నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం | అక్టోబర్20, 2023 | www.navatelangana.com

శ్వాసకోశ వ్యాధి గ్రస్తుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం

నవతెలంగాణ-నాంపల్లి



: మండలంలో ఎవరికైన శ్వాసకోశ ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ఉచితంగా పరీక్షలు చేయనున్నట్టు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రం నుండి ప్రత్యేక వైద్యులు, వాహనం రావడం జరుగుతుందని, అవసరం అయిన వారికి అక్కడే ఎక్స్ రే కూడా తీయడం జరుగుతుందని నాంపల్లి పీ హెచ్ సి డాక్టర్ సయ్యద్ ఇక్బాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు.పైన చెప్పిన లక్షణాలు ఉన్న అందరూ పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీపీఐ(ఎం)సీనియర్ నాయకుడు మృతి



- పార్టీ జెండా కప్పి జూలకంటి నివాళ్ళు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని జప్తివీరప్పగూడెం కు చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు దొంగరి సైదయ్య (70) గురువారం అకాలంగా మృతి చెందారు. ఆయన మృతదేహానికి పార్టీ జెండా కప్పి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నివాళ్ళు అర్పించారు. ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు తెలిపారు. మండల నాయకులు పేలుపోలు శ్రీనివాస్ ఉన్నం వెంకటేశ్వర్లు నాయకులు ఉన్నారు.

రైతాంగ పోరాట విరమణ పూర్వం

1948 సెప్టెంబర్ 17 పరిస్థితులు

- నేటికీ తాత్కాలిక సమస్యగానే మిగిలిపోయింది.
- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అనంతరామ శర్మ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

1947 ఆగస్టు 15 ఆంగ్లేయులు భారతదేశాన్ని వదిలిపెట్టి వెళ్లిపోతూ ఇండియన్ యూనియన్‌గా, పాకిస్తాన్‌గా విడగొట్టి స్వాతంత్ర్యం ఇచ్చారు. సంస్థానాధీశులకు స్వాతంత్రం ఇస్తూ మీ ఇష్టం మీరు ఇండియన్ యూనియన్‌లో కానీ, పాకిస్తాన్ లో కానీ కలవవచ్చు. లేదా స్వతంత్ర రాజ్యాంగా ఉండవచ్చు అని వివరించారు. నైజాం ప్రభుత్వం, కాశ్మీర్ ప్రభుత్వం, జూనాగడ్ ఎటు తేల్చుకోలేదు. కాశ్మీర్ ప్రభుత్వం పై పాకిస్తాన్ దాడి చేసింది. దీంతో అప్పుడు ఉన్న ప్రభువు ఇండియన్ యూనియన్‌లో కలుస్తున్నట్లు ప్రకటించి భారత ప్రభుత్వ సహాయం కోరారు. దాంతో కాశ్మీర్ యుద్ధం జరగటం. ప్రపంచ పెద్దలంతా జోక్యం చేసుకొని పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రాంతాన్ని పాకిస్తాన్ ఆధీనంలో ఉండేటట్లుగా, మిగతా భాగం ఇండియన్ యూనియన్ లో కలసి పనిచేసేటట్లుగా తాత్కాలిక ఏర్పాటు చేశారు. అది నేటికీ తాత్కాలిక సమస్యగానే మిగిలిపోయింది.

నైజాం ప్రభు ఎటు తేల్చుకోలేక సందిగ్ధంలో ఉండి పోయాడు. రాష్ట్రంలో ఆంధ్ర మహాసభ పేరుమీద ఏర్పడ్డ సంఘం (కమ్యూనిస్టు పార్టీ) నల్లగొండ, వరంగల్, మహబూబ్‌నగర్, మొదలైన ప్రాంతాలలో గ్రామాలలో గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసింది. 500 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న వారి భూమిని పంచింది. అది ప్రజలకు సరిపోకపోతే 200 ఎకరాలు, 100 ఎకరాలు ఎక్కువగా ఉన్న భూముల పంపకాన్ని కి తీసుకుంది. ఇవి కాక గ్రామాలలో పేదలు అవసరాల కోసం భూమిని తాకట్టు పెడితే పాటువారీల సహాయంతో తాకట్టుదారులు ఆ భూమిని పట్టా చేసుకోవడం జరిగేది. కరువు వచ్చి, సేద్యం చేయక, శిస్తు చెల్లించలేక



భూమి వదిలిపెడితే ఆ భూమిని పట్వారిలు కాలక్రమేన తమ పేరున లేదా బంధువుల పేరున లేదా వారికి ఇష్టమైన పేరున మార్పిడి చేసేవారు. ఉద్యమ కాలంలో దళ నాయకులు, గ్రామ కమిటీలు ఆ భూములను తిరిగి పూర్వం నుండి అనుభవిస్తున్న వారికి స్వాధీనం చేశారు. నాలుగువేల గ్రామాలు విముక్తి పొంది గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. అందులో గ్రామంలోని అన్ని వర్గాలకు చెందిన వారిని సభ్యులుగా చేర్చుకున్నారు. పెద్ద గ్రామమైతే ఇద్దరు, చిన్న గ్రామం అయితే ఒక్కరు, వారితోపాటు మహిళలను కమిటీలో చేర్చారు. ఈ విధంగా మొట్టమొదటిసారి మహిళలకు ప్రాధాన్యత కలిగింది. మొత్తం కమిటీ 9 నుండి 15 వరకు సభ్యులతో ఉండేది. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే వీరే పరిష్కరించేవారు. ఆ సందర్భంగా చిన్న చిన్న వరద కాలువలు, గండిపడ్డ కుంటలను మరమ్మత్తులు చేసుకునేవారు. దళాలు, దళనాయకులు గ్రామాలకు వచ్చినప్పుడు వారి రక్షణ కు గ్రామ యువకులు సహకరించేవారు.

నైజాం అనుచరుడైన కాసిం రజ్వి సొంత సైన్యాన్ని ఏర్పాటు చేశారు. వీరే రజాకార్లు. రజాకార్లుగా చేరిన వారిలో ఎక్కువగా రెండవ ప్రపంచ యుద్ధంలో సైన్యంలో చేరి యుద్ధమనంతరం తొలగింపబడ్డవారు. గ్రామాలలో పని లేని యువకులు, రాజు మతానికి చెందినవారు. వీరందరూ భృతి కొరకు రజాకాలుగా మారారు. అందరూ దుర్మార్గమైన స్వభావం కలవారు కాదు. కొందరు మాత్రం క్రూరంగ వ్యవహరిస్తూ స్త్రీల మానప్రాణాలను బలికొంటూ ఆస్తులను కొల్లగొట్టి అనుభవించేవారు. వీరి పీడన విముక్తి గ్రామాలలోని ప్రజలు ముఖ్యంగా మహిళలు ఉదయం పూట ఇంటి పని ముగించుకొని ఒక్క దగ్గర గుంపు కూడేవారు. రజాకార్లు వస్తే కారంపొడి, ఉడుకు నీళ్లతో, ఒడిశాలతో, కర్రలతో, రోకలిబండ్లతో సిద్ధంగా ఉండేవారు. తిరిగి సాయంత్రం ఎవరి పనులపై వారు వెళ్లేవారు. రాత్రిపూట రజాకాలు రావడం తక్కువ. దళాలు వస్తే వారికి భోజన సౌకర్యం కల్పించేవారు. గ్రామాలలో చదువుకున్న పెద్దలు, పూజారులు, మహిళలు, చదువురాని యువతి, యువకులకు రాత్రిపూట చదువు నేర్పే వారు. దల సభ్యులు కూడా చదువు నేర్చుకునే వారు. పలకా,బలపం వారి వెంటే ఉంచుకొని ప్రయాణించేవారు. ఈ సందర్భంగా కళాపోషణ, పాటలు, ఆటలు, రాత్రిపూట సాగేవి. దీనితో జనం ఉత్సాహం పొందేవారు.

నకిరేకల్‌లో విజయం నాదే

- కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నకరేకల్ నియోజకవర్గంలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలతో గెలుపు తనదేనని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని నెమ్మాని గ్రామంలో ప్రతిష్టాపన చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ అలుగుబెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు.. ఉపసర్పంచ్ బుర్రి యాదగిరి సహకార సంఘం డైరెక్టర్ బండ లింగారెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, వార్డు సభ్యులు దేవరపల్లి శ్రీధర్ రెడ్డి, బండ పద్మ, గోలి రజిత, రూపాని లింగస్వామి మాజీ వార్డు మెంబర్ ఎల్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పంగ రాజు, సర్వయ్య బుర్రి మధుసూదన్ , పెసరు వెంకట్ రెడ్డి, బండ వెంకట్ రెడ్డి, ఈదునూరి వంశీధర్ రెడ్డి, పెసరు కృష్ణ రెడ్డి, చిట్టిపోలు ఉపేందర్‌లు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన త్వరత మెదటి రోజు ప్రచారంలో భాగంగా నెమ్మాని గ్రామానికి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ గ్రామ యువకులు ఎంతో చైతన్యవంతులన్నారు. గత ఎన్నికల్లో ఎలాగైతే మైజారిటీ ఇచ్చారో ఈ ఎన్నికల్లో కూడా అంతకుమించి మైజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ నెల రోజుల ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. మొదటి నుంచి కష్టపడి కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటానని మాట ఇచ్చారు. మండల పరిధిలోని బ్రహ్మణవెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా 62 వేలు సాగు నీళ్లను నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత అసెంబ్లీ లో మాట్లాడి 99శాతం పనులు నా హయాంలో పూర్తయ్యాయన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరం కలిసి బ్రాహ్మణవెల్లంల ఓపెన్ చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్యా , మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, కట్టంగూరు మాజీ జెడ్పీటీసీ మాదాసు యాదగిరి, నార్కట్ పల్లి ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుషల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చిట్టిపోలు పాపయ్య, యువజన నాయకులు అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, అలుగువెల్లి వెంకటీ రెడ్డి, నరసింహ , శ్రవణ్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- మెడికల్ రిప్స్ 10వ వార్షికోత్సవ సభలో దండంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్లో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (సీఐటీయు) పదో వార్షికోత్సవం సందర్భంగా యూనియన్ జెండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన కార్మికుల పనిగంటలు కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ కార్మికుల జీవితాలను కట్టు బానిసలుగా మారుస్తుందని ఆరోపించారు. మందుల మార్కెటింగ్ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని, మందుల ధరలు తగ్గించి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెరుపల్లి నిరంజన్, కార్యదర్శి రావుల రవి కుమార్, కోశాధికారి పొలారమేష్, ఉపాధ్యక్షులు మహేష్, అనిల్ కుమార్, అశోక్ రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయండి

- కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

నవతెలంగాణ-నకిరేకల్



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు.రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇవిఎం ల భద్రత,డిస్ట్రిబ్యూషన్ రిసె ప్షన్ కేంద్ర ఏర్పాటుకు ప్రతిపాదిత భవనాలను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులతో కలిసి పరిశీలించారు. గురువారం నకిరేకల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఇవిఎం ల భద్రతకు గదులు, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. రిషిప్షన్ కేంద్ర ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ ల ఏర్పాటుపై చుట్టూ తిరిగి పరిశీలించారు. బ్యారికేడ్ల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో ఎన్నికల ప్రక్రియ చేపడుతున్న రోజులో ముందస్తుగా ఆయా విద్యాసంస్థల యాజమాన్యం కు తెలియపర్చి, ఆ రోజుల్లో పాఠశాలకు సెలవులు ఇచ్చేలా చూడాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, అదనపు ఈవిఎం లతో సహా భద్రపర్చడానికి సరియైన హాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం నకిరేకల్ పాత మార్కెట్ భవనం లో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో ఏర్పాటు చేసిన సువిధ, సీ-విజిల్, సహాయ వ్యయ పరిశీలన, అకౌంటింగ్ టీమ్, వీవీటీ టీమ్ ల ఏర్పాట్ల ను పరిశీలించి నామినేషన్ లు దాఖలు చేసేప్పుడు పాటించాల్సిన నిబంధనలపై సూచనలు చేశారు. ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలాజీ తహసిల్దార్ ప్రసాద్ ఉన్నారు.

పాలస్తీనపై ఇజ్రాయెల్ అమానుష దాడిని ఆపాలి

నవతెలంగాణ-నకిరేకల్

పాలస్తీనా ప్రజలపై మారణహోమం సృష్టిస్తు ఇజ్రాయెల్ కిరాతకంగా అమానుషంగా వ్యవహరిస్తోందని దీన్నీ ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, అంబటి చిరంజీవి అన్నారు. గురువారం న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి సోమన్న, అనిల్, శివ, రెహన్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ,బొంతల చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలోని ధాన్యాన్ని గురువారం సీపీఐ(ఎం), రైతు సంఘం ప్రతినిధుల బృందం పరిశీలించింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరికి క్వింటాకు రూ.2800 మద్దతు ధర ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పత్తి పంటకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 15 వేల రూపాయలు మద్దతు ధర ఇచ్చి సహకరించాలని డిమాండ్ చేశారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని, గోనెసంచుల కొరత నివారించాలని డిమాండ్ చేశారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో 40 మంది రైతులకు పైగా వడ్ల రాశులు పోశారని ,వెంటనే కొనుగోలు ప్రారంభించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ,అవిశెట్టి శంకరయ్య పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ , మండల నాయకులు శీలా రాజయ్య, వడ్డేపల్లి ఎల్లయ్య , కురుపటి లింగయ్య ,వెంకన్న ,సత్తిరెడ్డి, యాదమ్మ ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలని ధర్నా

నవతెలంగాణ - చండూరు



మర్రిగూడ మండలం చెర్లగూడ రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న కుదాబాక్ష్ పల్లి గ్రామ రెవిన్యూకి సంబంధించిన 58 ఎకరాల రైతులు తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ గురువారం చండూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీపీఐ మండల నాయకులతో కలిసి ఆర్డీఓ దామోదర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి మాట్లాడారు. వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల సిపిఐ సహాయ కార్యదర్శి బూడిద సురేష్ ,ఎరుకలి నిరంజన్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇష్కిల్ల మహేందర్ , ఖుదాభాక్ష్ పల్లిగ్రామ రైతులు ఐతగోని లక్ష్మయ్య మదగోని సైదులు, రమవత్ గణేష్ ,బ్రమ్మచారీ ,బిక్షమ్యయ,యాదగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రమేష్ రెడ్డి మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, గ్రామపంచాయతీ కోఆప్షన్ మెంబర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సింగిరెడ్డి రమేష్ రెడ్డి (66) అనారోగ్యంతో మరణించడం పట్ల ఆ పార్టీ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిట్టనగేష్‌లు సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలోని వారి ఇంటికి గురువారం వెళ్లి రమేష్ రెడ్డి మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి కమ్యూనిస్టు కావడం వలన ఆయన కూడా ఎర్ర జెండా పట్టి గ్రామంలో సీపీఐ(ఎం) అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా, సింగిల్ విండో డైరెక్టర్‌గా గ్రామ అభివృద్ధి కోసం సాయశక్తులా కృషి చేశారని కొనియాడారు .ఆయన మరణం పట్ల వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు మెట్టు నరసింహ, మెట్టు పరమేష్, మాజీ సర్పంచ్ నారగోని దుర్గయ్య, ఎంపీటీసీ మెంబర్ దేవరపల్లి సత్తిరెడ్డి, సీపీఐ(ఎం) గ్రామ శాఖ నాయకులు ఊడుగు సత్తయ్య, రుద్రారపు మురళి, రుద్రారపు లింగయ్య, మెట్టు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'మహిళలు అలుపెరగని పోరాటంతోనే విజయం

నవతెలంగాణ-మునుగోడు

తమిళనాడులోని వాచాతి గ్రామ ప్రజలపై లఘాయిత్యాలకు పాల్పడిన గ్యాంగ్ రేపు నేరస్తులపై అక్కడి మహిళలు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు గురువారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరస్తులైన పోలీసులు అడవిశాఖ రెవిన్యూ అధికారులను మద్రాస్ హైకోర్టు శిక్షించింది. అత్యాచార బాధితులకు 10 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని తెలిపారు. బాధితులైన ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కూడా కోర్టు ఆదేశించిన్నారు.. సంబంధిత కలెక్టర్ , ఎస్పీ , జిల్లా అటవీ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తీర్పు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మిర్యాల భారత్ , సిఐటియు జిల్లా నాయకులు వరుకుప్పల ముత్యాలు , యాసరాని శ్రీను , రైతు సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్ , వేముల లింగస్వామి , వీరమల్లు , వడ్లమూడి హనుమయ్య , పగడాల కాంతయ్య తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం

నవతెలంగాణ-చిట్యాల



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమర్శించారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపిన పాలక పక్షాలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ,దళిత బంధు పథకం వంటి సంక్షేమ పథకాలు అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఆ పార్టీ నాయకులు మెట్టు పరమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల నాయకులు మెట్టు నర్సింహా, ఊడుగు సత్తయ్య, బాతరాజు ఇస్తారి ,బాలు, మురళి, వెంకన్న, బలరాం, మల్లేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష,కార్యదర్శులను అభినందించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలంలో బీఆర్‌ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రతిష్టాత్మకంగా జరిగిన పెద్దవూర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలలోబీఆర్‌ఎస్ పార్టీ(ఎమ్మెల్సీ వర్గం) ఏక పక్షంగా ఘన విజయం సాధించింది. ఈసందర్భంగాఎన్నికల్లో విజయం సాధించిన వారిని గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి అధ్యక్ష కార్యదర్శులు అటికం యాదగిరి, ఉపాధ్యక్షులు ఈద సైదులును పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యదర్శి ఈద వెంకటేష్, డైరెక్టర్లు ఈద అంజయ్య,అటికం శేఖర్, గుండెబోయేన బాలాజీ,జోగు రామచంద్రం, గుండెబోయిన రాములమ్మ,జోగు శంకరమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నడ్డి లింగయ్య, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పులిమల కృష్టారావు,బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మెన్ కెవిరామారావు,జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు రమావత్ రవి కుమార్, మత్స్య సంఘం నాయకులు డైమండ్, అంజి, అటికం శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఆవరణలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ ఆర్టీసి డిపో ఆవరణలో మహిళా కండక్టర్లు, ఉద్యోగులు బతుకమ్మ పాటలతో ఆడారు. ఆట పాటల్లో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, డిపో మేనేజర్ బొద్దు పాల్, అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి, ఉద్యోగ సంఘాల నాయకులు రామావతారం, ఇక్బాల్, పద్మ, లక్ష్మమ్మ, పార్వతి, భారతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన సంప్రదాయ, సాంస్కృతికి ప్రతీకలన్నారు. ఉద్యోగాలు చేస్తునే సంస్కృతిని కాపాడటం అభినందనీయమన్నారు.

మునుగోడు: మునుగోడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం అధికారులు , ప్రజా ప్రతినిధులు ఆరవ రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆడపడుచుల ఆత్మగౌరవం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. బతుకమ్మ చీరను అందజేసి ఆడబిడ్డలకు ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ భాస్కర్ , ఎంపీ ఓ సుమలత పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులను ఆగౌరపర్చిన ఎంపీడీవో

- యు నాన్సెన్స్ గెటవుట్ అంటూ వ్యాఖ్యలు
- అధికారి తీరుపై ప్రశ్నించిన జెడ్పీటీసీ
- సమావేశం నుండి జెడ్పీటీసీని కూడా వెళ్లిపొమన్న వైనం
- ఎంపీడీవో తీరుపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు
- క్షమాపణ చెప్పాలని ధర్నాకు దిగిన జెడ్పీటీసీ, సర్పంచులు,ఎంపీటీసీలు

నవతెలంగాణ-మునుగోడు



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులను ఎంపీడీఓ అవమానపర్చారు. సభ ప్రారంభ సమయంలో సర్పంచుల సమస్యలను సభా దృష్టికి తీసుకెళ్లేందుకు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిర్యాల వెంకన్న మైకు ఇవ్వమని అధికారులను కోరాడు. ఎంపీడీవో ఆర్.భాస్కర్ సర్పంచ్ మిర్యాల వెంకన్నను యు నాన్సెన్స్ గెటవుట్ అని అనడంతో జెడ్పీటీసీ నారాబోయిన స్వరూప రాణి కలగజేసుకొని ప్రజా ప్రతినిధులను గౌరవించకుండా అసభ్య పదాలను వాడటం ఏంటని ప్రశ్నించారు. దీంతో అవసరమైతే నువ్వు కూడా వెళ్ళిపో అని జెడ్పీటీసీని అనడంతో ఒక్కసారిగా సమావేశంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో ఆగ్రహానికి గురైన జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశ మందిరాన్ని వాకౌట్ చేసి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ప్రజా ప్రతినిధులు సమావేశ మందిరం నుండి బయటకు వస్తుండగా వెళ్లిపోయిన పర్వాలేదు. 'నేను 18 ఏండ్లుగా ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్నాను నాకేమీ భయం లేదంటూ అనడంతో అందులో ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆశ్చర్యానికి గురయ్యారు. సమావేశంను నిర్వహించేందుకు ఎంపీపీ కర్ణాటక స్వామి యాదవ్ ప్రజా ప్రతినిధులను ఆహ్వానించినప్పటికీ ప్రజా ప్రతినిధులను అగౌరపరిచిన ఎంపీడీవో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారి తీరులో మార్పు రాకుండా సమావేశ మందిరంలోనే భీష్మించి కూర్చోవడంతో సమావేశానికి హాజరుకాకుండా ప్రజాప్రతినిధులు తిరిగి ఇంటి బాట పట్టారు. అధికారి తీరుపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

'ఫస్ట్ మీ ఊరిలో శానిటేషన్ సక్రమంగా చెయ్ అంటూ సర్పంచి పై ఎంపీడీవో బుకాయింపు.

మునుగోడు సర్పంచి మిర్యాల వెంకన్న పై ఎంపీడీవో చేసిన వ్యాఖ్యలు సరైనది కాదని ఎంపీడీవో ను ప్రశ్నిస్తున్న కొంపెల్లి సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ ను ఇక్కడ నన్ను అడగడం కాదు ఫస్ట్ మీ ఊరిలో ఫస్ట్ శానిటేషన్ సక్రమంగా చేసుకో పో అంటూ సర్పంచ్ పై ఎంపీడీవో అవాకులు చవాకులు పేల్చారు . సమావేశం జరిగేదే సమస్యల ను చెప్పుకునేందుకు కదా సమస్యలను చెప్పుకునేందుకు అడిగిన వారందరిని అవమానపరచడం ఏంటని ప్రజా ప్రతినిధులు ప్రశ్నించారు..?

సమావేశానికి కరెంటు అంతరాయం

విద్యుత్ బిల్లు రీచార్జ్ చేసినా తర్వాత సరఫరా అయిన విద్యుత్..ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వ సభ సమావేశం గురువారం మునుగోడు మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 11 గంటలకు నిర్వహించే సర్వసభ్య సమావేశం ఆ కార్యాలయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడానికి గమనించిన మండల పరిషత్ అధికారులు విద్యుత్ అధికారులకు సమాచారంఅందజేశారు. అధికారులు హుటాహుటిన మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి విద్యుత్ మీటరును పరిశీలించారు. విద్యుత్ రీచార్జి చెల్లించకపోవడం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని విద్యుత్ అధికారులు తెలపడంతో మండల పరిషత్ అధికారులు విద్యుత్ రీచార్జి చెల్లించడంతో 11 గంటల 48 నిమిషాలకు విద్యుత్ సరఫరా కావడంతో సమావేశం ప్రారంభమైంది.

రైతులు నాణ్యత పాటించి మద్దతు ధర పొందాలి

నవతెలంగాణ- నాగారం



రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని మండల తాసిల్దార్ బ్రహ్మయ్య అన్నారు గురువారం నాగారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ మట్టి తాలు తేమశాతం లేకుండా నాణ్యమైన గింజలను కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు అనంతరం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి వి బి కే లు కనకం స్నేహలత షర్మిల విజయ సెంటర్ నిర్వాహకులు మామిడి ధనలక్ష్మి వేర్పుల సువర్ణ ధనమ్మగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల అసమానతలను తొలగించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



మండల పరిధిలో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల పట్ల సమాజం చూస్తున్న వివక్ష అసమానతలు నిర్మూలించాలని బుధవారం ఏపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.వి ఫౌండేషన్ మండల ఇంఛార్జి వత్సవాయి లలిత మాట్లాడుతూ ఆడపిల్లలపై చిన్నచూపు చూస్తున్న సమాజం, ప్రభుత్వాలు ఉన్నత అధికారులు కుల సంఘాలు మార్పులు తీసుకురావాలని ఆమె కోరారు . ఈ శిక్షణ కార్యక్రమంలో కిశోర బాలిక సంఘాల లీడర్లు , ఎం.వి ఫౌండేషన్ ఆర్గనైజర్స్ నాయిని సైదులు, పుల్లూరు అలివేల ,కే .జయలలిత తదితరులు పాల్గొన్నారు.

కలంచర్ల లింగయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు కలంచర్ల లింగయ్య (85) మృతి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో గురువారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలం చర్ల లింగయ్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. లింగయ్యకు చదువు లేనప్పటికీ పార్టీ పట్ల ఆచంచలమైన విశ్వాసం, విధేయత కలిగి ఉన్నారన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు ఎండి.జహీరుద్దీన్, బెల్లంకొండ మాణిక్యం, మోరపాక సైదులు, ఎరగాని అంజయ్య, మామిడి లింగయ్య, ఎరగాని సైదులు, పిడమర్తి నరసయ్య, గ్రామ ఎంపీటీసీ ఉప్పుల మల్లయ్య గ్రామ ఉపసర్పంచ్ కలం చర్ల చంద్రయ్య, పూలే అధ్యయన వేదిక జిల్లా నాయకులు జటంగి సమనయ్య ఉన్నారు.

పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం సీవిజిల్

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘనలపై పౌరుని చేతిలో సీవిజిల్ యాప్ ఒక బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సి.విజిల్ యాప్ కు సంబంధించిన ఫ్లెక్సీని జిల్లా యస్.పి రాహుల్ హెగ్డే తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో జరిగే అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం రూపొందించిన సీ-విజిల్ యాప్ పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిందన్నారు. ప్రస్తుతం ఈ యాప్‌ను ఆధునీకరించడంతోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో అనుసంధానం చేశారని అన్నారు. అక్రమాలకు సంబంధించిన ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే 100 నిమిషాల వ్యవధిలోనే దర్యాప్తు చేసి ఫిర్యాదుదారుడికి తెలియజేస్తుందన్నారు. ఈ సమాచారం జిల్లా ఎన్నికల అధికారితోపాటు నియోజకవర్గ పరిధిలోని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు సత్వరమే చేరుతుందని తదుపరి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.ఎన్నికల్లో పార్టీల అభ్యర్థులు, నాయకుల అక్రమాలు, కోడ్ ఉల్లంఘనలపై సామాన్య పౌరులు సైతం నేరుగా ఫిర్యాదు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఇప్పటివరకు 60 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ ఉన్న వారు ఈ యాప్‌ను గూగుల్, యాపిల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్లే స్టోర్‌కు వెళ్లి సీ-విజిల్ యాప్ అని టైప్ చేయగా.. 8.41 ఎంబీ ఉన్న యాప్ డౌన్‌లోడ్ అవుతుందని అన్నారు. వినియోగదారుడు తన ప్రాంతంలో జరిగిన కోడ్ ఉల్లంఘనలపై ఫొటో లేదా వీడియో, ఆడియో రూపంలో లోగోను బట్టి ఎంచుకుని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఆ ఫిర్యాదు నేరుగా ఎన్నికల సంఘానికి చేరుతుందని వారు పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులకు ఫిర్యాదు అందుతుందని తెలిపారు. ఈ యాప్‌లో ఎన్నికల సమయంలో చుట్టుపక్కల జరుగుతున్న కోడ్ ఉల్లంఘనలు పొందుపరుచవచ్చునని , ఈ యాప్ ద్వారా ఫిర్యాదు అందిన 10 నిమిషాల వ్యవధిలోనే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని 100 నిమిషాల వ్యవధిలో చర్యలు తీసుకుంటారని యస్.పి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ వీర బ్రహ్మ చారి, డీఎస్పీ నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి, డీఈఓ అశోక్ ,తహసీల్దార్ శ్యాం సుందర్ రెడ్డి ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్



నవతెలంగాణ-సూర్యాపేట

కార్మిక వ్యతిరేక పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవన్ లో జరిగిన సిఐటియు జిల్లా నిర్మాణం వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 2014 అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోల్ తెచ్చి కార్పొరేట్ అనుకూలమైన విధానాలు అనుసరిస్తుందని విమర్శించారు.మోడీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతోనీ అధికారం లోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థల ను కార్పోరేట్ దిగ్గజాలకు కారు చౌకగా అమ్మివేసి దేశాన్ని దివాలా తీయించిందన్నారు. రాష్ట్రం లో ఉద్యమ పార్టీగా అధికారం లోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రం లో 73 పరిశ్రమల వేతన సవరణ బిల్లు అమలు కొరకు జీవో విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ కార్మికుల పొట్టలు కొడుతున్నారని ఆయన అన్నారు.రాష్ట్రం లో ఆశా, అంగని వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు, గ్రామ పంచాయితీ కార్మికులు, ఆవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులతో వెట్టీ చేయించుకుంటూ వేతనాలు పెంచాలనే సోయి లేక పోవడం అన్యాయం అని ఆయన వాపోయారు. దళిత బంధు, గృహ లక్ష్మీ పథకాలు ఎన్నికల ముందు హడావుడి చేసి చివరికి ఎన్నికల కమీషన్ మీద నెట్టి చేతులు దులుపుకుంటున్నారన్నారు. రానున్న తెలంగాణ రాష్ట్ర అసంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతీ పార్టీ కార్మిక మేనిఫెస్టో విడుదల చేయాలని ఆయన కోరారు. తెలంగాణ లోని కార్మిక వ్యతిరేక రాజకీయ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, కోశాధికారి వెంకట్ నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీలం శ్రీను, సోమపంగు రాధాకృష్ణ,సహాయ కార్యదర్శులు చెరుకు ఏకలక్ష్మి, యల్క సోమయ్య గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు,సాయికుమార్, రణ్మియ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న వరి పైరును కాపాడాలని సీపీఐ(ఎం)ం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తారీకు నుండి 16వ తారీకు వరకు సాగర్ నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం ద్వారా కాల్వల చివరి భూములకు నీరు అందక వరి పైరు ఎండిపోతుందని పొట్ట దశలో ఉన్న వరి కి నీటిని విడుదల చేసి పంటను కాపాడాలని ఆయన కోరారు. రైతులు ఈ వానాకాలంలో బోర్లు బావులు ద్వారా వరి నాట్లు వేసుకున్నారని తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటి బోర్లు బావులు నీళ్ల లేక పైరు ఎండిపోతుందని ప్రభుత్వం చెబుతున్న విధంగా 10 గంటలు కరెంటు వరుసగా రాకపోవడం ద్వారా పారిన పొలం వరి మళ్ళీ పారి కిందికి నీరు దిగక వరి ఎండిపోతుందని అన్నారు. పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టిన రైతుకు వరి పొలం ఎండిపోయి దిగుబడి రాకపోతే రైతు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట చేతికి వచ్చే వరకు సాగర్ నీటిని పూర్తిస్థాయిలో వదిలి పంటను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ సిపిఎం నాయకులు పాతూరి శ్రీనివాసరావు కుంకు తిరుపతయ్య మర్రి నాగేశ్వరరావు గుర్రం యేసు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు బాధ్యతలు ఆర్‌డీఆర్‌కే అప్పగించాలి



నవతెలంగాణ-మద్దిరాల

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల లో తాను పోటీ చేసే సూర్యాపేట నియోజక వర్గం తో పాటు , జిల్లా లోని అన్ని నియోజక వర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించగల చరిష్మా ఉన్నా ఏకైక నాయకుడు దామోదర్ రెడ్డి అని .సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ గెలుపు బాధ్యతలు మాజీ మంత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి అప్పగిస్తే కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ ఖాయమని ప్రముఖ విద్యావేత్త జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకైక కరడు గట్టిన కాంగ్రెస్ వాది దామోదర్ రెడ్డి అని జిల్లా మొత్తంలో పార్టీ పై మంచి పట్టున్న ఏకైక నాయకుడు దామోదర్ రెడ్డి అని మూడు తరాల నుండి తాను తన కుటుంబం కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసిన మహా నేత అని వేల కోట్ల రూపాయల ఆస్తులను అమ్మి పార్టీ అభివృద్ధికి కర్చు చేసిన నిక్కరసు అయిన నాయకుడని కొనియాడారు.1985లో టి డి పి ప్రభంజనం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన కొద్ది మంది ఎమ్మెల్యే ల లో ఒకరు రాం రెడ్డి దామోదర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ అడుగు జాడల్లో నడిచిన ఏకైక సీనియర్ కాంగ్రెస్ నేత దామోదర్ రెడ్డి అని అలాంటి నాయకునికి జిల్లాలోని అన్ని నియోజక వర్గాల బాధ్యతలు అప్పగిస్తే కాంగ్రెస్ పార్టీ జిల్లాలో క్లీన్ స్వీప్ ఖాయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలతో బి అర్ యస్ పార్టీ నాయ కుల్లో గుబులు మొదలైందని అన్నారు.రాష్ట్ర ప్రజలు బి అర్ యస్ ప్రభుత్వాన్ని ఓడించడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ ప్రకటించిన అరుగ్యారెంటీ లను ప్రజల్లోకివిస్తృతంగాతీ సుకెళ్లాలని,రైతులు ,మహిళలు ,యువత, నిరుద్యోగులు,ఉద్యోగులు,ఆలోచించి కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తెచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి కానుక ఇవ్వాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు.నేడు ఎమ్మెల్యే మిర్యాల లో ఎన్నికల ప్రచారం,,, నవ తెలంగాణ నూతనకల్,,, మండల పరిధిలోని మిర్యాల లో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు పిఏసిఎస్ చైర్మన్ కనకట వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాల తో పాటు లింగంపల్లిలో ప్రచారం చేస్తూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేయనున్నట్లు తెలిపారు ఈ ఎన్నికల ప్రచారానికి బీఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీసీలకు 34 ఎమ్మెల్యే టిక్కెట్ లు ఇవ్వాలి

- తండు శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ బిసిలకు 34 అసెంబ్లీ టిక్కెట్ లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ వైస్ ఛైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో బిసిలకు రెండు అసెంబ్లీ టిక్కెట్ లు కేటాయించాలని ఆయన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబబాద్ జిల్లాలలో బిసిలకు టిక్కెట్ లు ఇవ్వలేదని, పలు జిల్లాలలో ఇతర పార్టీ ల నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్ లు ఇస్తున్నారని విమర్శించారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న అసలు సిసలైన కాంగ్రెస్ వాదులకు టిక్కెట్ లు ఇవ్వాలన్నారు. బిసిలకు తెలంగాణ రాష్ట్రములో కనీసం 34 టిక్కెట్ లు ఇవ్వాలని, లేనిపక్షంలో పార్టీ కి బిసి సమాజం దూరమవుతుందన్నారు. ఈ సమావేశంలో బిసి సెల్ నాయకులు బెంజారపు రమేష్, పంత నర్సయ్య, గుంటి సైదులు ముదిరాజ్, బిసి నాయకులు పాల్గొన్నారు.

బహుజన్ ముక్తి పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా రమేష్ కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట

సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ బలపరిచిన బహుజన ముక్తి పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లెటి రమేష్ కుమార్ ఎంపిక చేసినట్లుగా ఫ్రంట్ చైర్మన్ దాసరి అజయ్ కుమార్ గురువారం హైదరాబాదులో ప్రకటించారు.ఈ సందర్భంగా పల్లేటి రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన బహుజనముక్తి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి , సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ కు కృతజ్ఞతలు తెలిపారు.దేశంలో బహుజన బిడ్డల ఎదుగుదలకు అడ్డుపడుతున్నటువంటి మనువాద రాజకీయ పార్టీలను అనగా తొక్కడానికి బహుజన ముక్తి పార్టీ ఏర్పడిందని పేర్కొన్నారు.సామాన్య పేద ప్రజలకు కనీస అవసరాలు అందించాలేని రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలని వెంటనే గద్ద దించే వరకు ప్రతి ఒక్కరూ పోరాడాలని కోరారు. విద్య, వైద్యం లేనటువంటి మేనిఫెస్టో మనిషి భవిష్యత్తును ఏ విధంగా తీర్చి దిద్దుతుందో చెప్పాలని రాజకీయ పార్టీలకు సవాలు విసిరారు. ప్రజలందరు మంచం గుర్తుకు ఓటేసి తనని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

- మూడెం గోపిరెడ్డి

నవతెలంగాణ- హుజూర్ నగర్



హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతగాని లక్ష్మమ్మ, బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మూడే గోపిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ గురువారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి నాయకులు వరుస రాజీనామాలతో నియోజకవర్గంలో కారుకుఎదురు దెబ్బ తగులుతుంది.

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి



- తహసీల్దార్ శ్రీనివాసు

నవతెలంగాణ-అర్వపల్లి

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యము తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతులను పొందాలని మండల తహసిల్దార్ జై శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని జాజిరెడ్డిగూడెం అర్వపల్లి బొల్లంపల్లి ఉయా ్యలవాడ కుంచమర్తి పర్సాయిపల్లి గ్రామాల్లో ఇతర గ్రామా ల్లో ధాన్యం కొను గోలు కేంద్రా లను ప్రారం భించారు. నర్సా యిపల్లి గ్రామంలో ప్రారంభించిన అనంతరం తహసి ల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేట్ ధాన్యానికి 2300 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2189 రూపాయల చొప్పున మద్దతులను చెల్లిస్తుందన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మల్లేష్ సిసి నగేష్ వివిధ గ్రామాలకు చెందిన ఐకెపి నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని మాచారం గ్రామంలో రాజేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ అన్న యువసేన సభ్యులు యువసేన సభ్యుడు గంగారపు సతీష్, ఇటికాల రాజేష్, బొక్కల సురేష్, బాబు, సురేందర్, నాగరాజు, నాగరాజు, సతీష్, శ్రీను, పవన్, సందీప్, పృథ్వి, అఖిల్, చరణ్, పవన్, శోభన్ బాబు, గగన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రతి ఇంటికీ చేరవేయాలి

నవతెలంగాణ- నాగారం

బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రతి ఇంటిరీ చేరవేయాలని రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండ గాని అంబయ్య గౌడ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బూత్ కమిటీ ప్రతినిధుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వందమందికి ఒక బూత్ కమిటీ మెంబర్ ఇన్చార్జిగా ఉండి కెసిఆర్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలని వివరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కడియం పరమేశ్వర్ కూరం వెంకన్న చిప్పలపల్లి సోమయ్య ఉప సర్పంచ్ కన్నబోయిన భద్రయ్య చిప్పలపల్లి మల్లేష్ చిప్పలపల్లి ఉపేందర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

'హామీలు అమలు చేయని నాయకులకు గుణపాఠం చెప్పాలి'

నవతెలంగాణ -హుజూర్‌నగర్

ఆచరణ సాధ్యంగానే హామీలను ఎన్నికల ముందు ఇస్తూ గెలిచిన తర్వాత అమలు చేయని నాయకులకు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సామాజిక కార్యకర్త కే దేవ మాణిక్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ గాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కొద్ది మంది బడా నాయకులకే దేశ సంపదను దోచిపెడుతుందని దేశ అభివృద్ధి పట్ల వారికి చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి నీతివంతమైన పరిపాలన అందించే నాయకులకే ఓట్లు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.

మతసామరస్యానికి ప్రతీక భానుపురి

- మంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

సర్వమతాల సమాహారం సూర్యా పేటఅని, ఒకరి సంస్కృతి నిమరొకరు గౌరవించ ుకుంటు న్న ఇక్కడి ప్రజల ఉన్న మధ్య ప్రేమా అబి.మానాలు మత సామరస్యానికి ప్రతీక అని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.గురువారం స్థానిక 5వ వార్డు శాంతినగర్ లోని కనకదుర్గ అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ప్రజలతో కలిసి సహపంక్తి బోజనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని ధానా లలో కెల్లా మహా దానం అన్న దానం అన్నారు.(త్వరలోజరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో యువత సరైన నాయకుడికి మద్దతు తెలిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక కౌన్సిలర్ షేక్ బాషా మియా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలే కొంప ముంచనున్నాయా?

నవతెలంగాణ-మఠంపల్లి

గతఅసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రం వచ్చి నాలుగున్నర ఏండ్లే అయింది,అప్పుడే అన్నీ చేయగలమా మరొకసారి అవకాశం ఇవ్వండి ముఖ్యమ ంత్రి కేసీఆర్ మాట లుచెప్పి గట్టెక్కారు. ఆ ఎన్నికల్లో ఇచ్చిన సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయకపోవడం ,ముఖ్యంగా దళిత ,బీసీ బంధుపథకాలు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తలనొప్పులు వెరసి గ్రామాల్లో తలనొప్పిగా మారాయని సర్వత్రాచర్చి ంచుకుంటున్నారు.ఈ నేప థ్యంలో నవతెలంగాణ ప్రత్యేక కథనం.ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ కూడిన చోట పథకాల అమలు తీరుపై ఎమ్మెల్యేల తీరుపై చర్చించుకోవడం కనిపిస్తుంది.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేకపోయారని, గ్రామపంచాయతీలకు డాక్టర్ల కొనుగోలు మొదలు దళిత,బీసీ బంధులు కమిషన్ బంధులుగా మారాయని బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు.ఈపథకాలు ఊరిక్కోకోడి ఇంటికొకఈక అన్న చందంగా ఉన్నాయని,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మాట సరే అంటున్నారు. దళిత బంధు విషయంలో నియోజకవర్గంలోగతంలో కొందరికిఇచ్చి ఇటీవల మరికొందరికి ఇచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ముందు రోజు వరకు లబ్దిదారులు ఎంపిక చేసేందుకు కసరత్తు జరుగుతూనేవుందని,అందులో గ్రామాల్లో ఉన్న దళితులు కుటుంబాల్లో ఒకరికి వచ్చిన డబ్బులో 5,6 గురు పంచుకోవాలని చెప్పినట్లు చర్చించుకుంటున్నారు. అయినాఎన్నికలువచ్చాయని ఇస్తారో,ఇవ్వరో అనేమీమాంసలో పడ్డారు. ఇదే పరిస్థితి జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లోనూ,రాష్ట్రంలో ఇదేపరిస్థితి నెలకొందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించినవి శిథిలావస్థకు చేరినా పంపిణీ చేయలేని వైనం కనిపిస్తుంది. ఉదాహరణకు హుజుర్ నగర్ నియోజకవర్గంలో సుమారు ఏడు వేల దళిత కుటుంబాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం దళితబందు ఐదు శాతం మందికి కూడా రాలేదు.బీసీలు అధికంగా ఉన్న ఈనియోజకవర్గంలో ఊరికి రెండు,మూడు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడంతో ఆయా వర్గాలను వ్యతిరేకత కనిపిస్తుంది. ఈ ఎన్నికల్లో అనేకమంది ఎమ్మెల్యే అభ్యర్థులు పోల్ మేనేజ్‌మెంట్ నమ్ముకొని ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

బహుజన బిడ్డలు అంతా ఏకం కావాలి

- బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



బహుజన రాజ్య స్థాపనకు బహుజన బిడ్డలు అంతా ఏకం కావాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎల్గూరి మల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు100 మంది బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బిఎస్పీలో చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గం నుండి బహుజన రాజ్యాధికారానికి కృషి చేయాలని కోరారు. బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని గడీల పాలనను అంతం చేయడానికి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగలి సత్తయ్య, ముక్కిడి వెంకన్న, బినోయా , నయోమి,సైదులు బోయపల్లి ముత్తయ్య. పిడమర్తి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని యిఐల యటీఎఫ్ జిల్లా కార్యాలయం లో శుక్రవారం ఉదయం పది గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏ డబ్ల్యూ) జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) జిల్లా కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు,దళిత హక్కుల పోరాట సమితి (డి ఎస్ పిఎస్) జిల్లా కార్యదర్శి రెమిడాల రాజు లు తెలిపారు.గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.జనాభా దామాషా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ,సబ్ ప్లాన్ చట్టానికి నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి ఖర్చు చేయాలని పేర్కొన్నారు.భూమిలేని దళిత కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ భూములు పంచాలని కోరారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్టం తేవాలని, ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్ల రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసి నిత్యవసర సరుకుల ధర నియంత్రించాలని పేర్కొన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టాన్ని రక్షించాలన్నారు. అంటరానితనం కులవివక్ష వ్యతిరేకంగా ప్రభుత్వాలే ప్రచార ఉద్యమాన్ని నిర్వహించాలనే డిమాండ్లతో సమావేశాన్నీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య హాజరవుతున్నారని పేర్కొన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఉద్యోగ,కార్మిక,సామాజిక ప్రజాసంఘాల నాయకులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

'కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలి'

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపాలని మలిదశ ఉద్యమకారుడు రావి సురేందర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన టీచర్స్ కాలనీలో తొలిదశ, మలిదశ ఉద్యమకారులతో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో నిరుద్యోగుల త్యాగాలను, తెలంగాణ ఉద్యమ తీవ్రత చూసి సోనియా గాంధీ చలించి తెలంగాణ రాష్ట్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. ఈసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అసెంబ్లీకి పంపడానికి భువనగిరి తెలంగాణవేదిక కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం వారు టీచర్స్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తెలంగాణ వేదిక కన్వీనర్లు మైసయ్య, బాల నరసయ్య, చిరంజీవిలు పాల్గొన్నారు.

రైల్వే ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



సీసీఎస్ ఎన్నికలలో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్, కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి ఆలేరు పట్టణంలో గురువారం ఎన్నికలు జరిగాయి. ఈ పోటీల్లో మజ్దూర్ యూనియన్‌కు 12 మంది, సంగ్ 12 మంది, ఎస్సీ, ఎస్టీ 10, ఇండిపెండెంట్ ముగ్గురు మొత్తం 37 మంది ఎన్నికల్లో పోటీ చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, సికింద్రాబాద్ డివిజనల్ ఎన్నికలలో, ఏడవ నెంబర్, బ్యాట్ గుర్తుపై బి. శ్రీనివాసు పోటీ చేశారు. 250 ఓట్లకుగాను దాదాపు 200 పైచిలుకు ఓట్లు పోలయ్యాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీ చిలుగు స్వామి, ఆలేరు బ్రాంచ్ చైర్మన్ తిరుపతిరావు, సెక్రటరీ యలేందర్, డెలిగేట్, శ్రీనివాసు, ఇఎల్ఎస్ బ్రాంచ్ సెక్రెటరీ, నరసింహా రెడ్డి, బత్తుల కిరణ్, వతాళ సుధాకర్, ట్రెజరర్ శ్రీశైలం, ముత్యం అనీలు, ఆరూరి వంశీధర్ పాల్గొన్నారు.

ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే టీముల అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్, అకౌంటింగ్ టీమ్, ఎంసిఎంసి తదితర టీముల అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ప్రతి విషయాన్ని నిశితంగా గమనిస్తుందని, జిపిఎస్ పద్ధతి ద్వారా నోడల్ టీములపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీపై పకడ్బందీగా నిఘా ఉంచాలని, చెక్ పోస్టులు, జిల్లా సరిహద్దులలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, కంట్రోల్ రూముకు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమాచారం అందించి పరిష్కారం దిశగా కృషి చేయాలని, ఫిర్యాదులపై 90 నిమిషాల లోపు సంబంధిత ప్రాంతానికి చేరుకొని చర్యలు తీసుకోవాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని, టీములు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులలో భాగంగా పట్టుబడిన నగదును సీజ్ చేసి జిల్లా కోశాధికారి కార్యాలయానికి అప్పగించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నియమించిన బృందాల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందని, రిజర్వులో ఉన్న అధికారులు కూడా నిబంధనల పట్ల క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, వారు కూడా విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు, ఎంసిసి నోడల్ అధికారి సునంద, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, వివిధ టీముల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

అనాజిపురం గ్రామంలో ధాన్యం కొనుగోల్లను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం)గ్రామ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా రైతులు మార్కెట్లో ధాన్యం తెచ్చి పోస్తున్నా ఇప్పటికీ కొనుగోల్లను ప్రారంభించకపోవడంతో.. వేరే దారి లేక రైతులు బయట ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరకు విక్రయించుకొని తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోల్లను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అధికారులను కోరారు.

కాంగ్రెస్ మాటిస్తే నెరవేరుస్తుంది

- ప్రజా చైతన్య యాత్రలో చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

కాంగ్రెస్ మాటిస్తే నెరవేర్చి చెప్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం రాత్రి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌ను సాధారణ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మునుగోడు వెనుకబాటుకు గురైంది అన్నారు. ప్రజల గోడు తెలుసుకునేందుకు ప్రజా చైతన్య యాత్ర చేపట్టినట్లు చెప్పారు.



148 గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలు తెలుసుకున్నానన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పొందుపరిచిన అన్ని అంశాలను నెరవేర్చి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, నాయకులు మాజీ ఎంపీపీ వాంకుడోతు బుజ్జి, ఎం.బాలకృష్ణ,రాసమల్ల యాదయ్య.ఎండి అక్బర్ అలీ,గూడూరు వెంకటరెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, రాచకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవకుడిగా వస్తున్నా.. ఆశీర్వదించండి



- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -రాజాపేట

రానున్న ఎన్నికల్లో ప్రజాసేవకుడిగా వస్తున్నాను.. ఒక్కసారి ఆశీర్వదించండి అంటూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య కోరారు. గురువారం రాజపేట మండలంలో కాంగ్రెస్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుమలత ఆధ్వర్యంలో మండలంలోని బొందుగుల, కురారం, బూరుగుపల్లి, రాజాపేట, పారుపల్లి గ్రామాల నుండి సుమారుగా 1000 మంది కాంగ్రెస్ పార్టీలో ఐలయ్య సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అధికారం రాగానే కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు. రాజాపేట నుండి గుట్ట వరకు రోడ్డు అధ్వానంగా తయారయిందని, ఆనాడు కిరణ్ కుమార్ రెడ్డి హయంలో రోడ్డు ఓటు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని తెలిపారు. రాజాపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ముందంజలో ఉంచుతానని ఒక్కసారి ఆకాశం ఇచ్చి చూడండి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ ,కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెంటయ్య ,బాలరాజు గౌడ్, రామచంద్ర రెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వీరేశం,ఇంజన్ నరేష్, సీతాల వీరయ్య, కాల నరసింహులు, బక్కయ్య, రంగ నరేష్, భాస్కర్ గౌడ్, యాదేశ్, సత్యనారాయణ, నవీన్ కుమార్, అంబా బాయ్, వీరయ్య యాదగిరి బాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బందులు లేకుండా చూడాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



రేపటి నుండి ప్రారంభమయ్యే ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు పనిచేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు తెలిపారు. గురువారం నాడు ఆయన తన ఛాంబర్లో లారీ ట్రాన్స్పోర్టు కాంట్రాక్టర్లతో సమావేశమై రేపటి నుండి ప్రారంభించే ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రవాణా పరిస్థితులను సమీక్షించారు. జిల్లాలో 6 బ్లాకులుగా ఏర్పరచి ధాన్యం రవాణా చేయడం జరుగుతుందని, లారీలను సిద్ధంగా ఉంచాలని, కేంద్రాలకు వచ్చే ధాన్యం దృష్టిలో వుంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని లారీలకు ఎత్తి మిల్లులకు చేరవేసేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, అధికారులు ఉన్నారు.



వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

వివిధ వృత్తుల్లోని వృత్తిదారులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని అభివృద్ధి చెందాలని మండల పరిధిలోని వెలువర్తి గ్రామ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి అన్నారు. గురువారం గ్రామంలో లేబర్ కార్డుదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 15 రోజుల ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వివిధ వృత్తుల్లోని వారు శిక్షణ శిబిరాలు ఉపయోగించుకొని వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు. శిక్షణ కాలంలో ఉపకార వేతనంతో పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ను అందజేస్తారని, అదేవిధంగా వృత్తి నైపుణ్యం సాధించిన వారికి ప్రభుత్వ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపిసి జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, మధు, ఆలకుంట్ల కృష్ణ, మారబోయిన స్వామి, కనకలక్ష్మి, దేవేంద్ర, కృష్ణలీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-వలిగొండ

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పైల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ మల్లేపల్లి కి చెందిన సుమారుగా 30 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది .చేరినవారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పల్లెర్ల సహదేవ్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి పడమటి కిషన్ పల్లెర్ల నవీన్ గట్టు శివ గొల్ల రిషి పల్లెర్ల మనోజ్ రాకేష్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి ప్రధాన కార్యదర్శి దొంతరబోయిన నరేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి శాంతికుమార్ పల్లెర్ల రామచంద్రు బుంగమట్ల సుధాకర్ బల్లూరు నరేష్ రెడ్డి మన్నెం ప్రకాశ్ రెడ్డి సుధాకర్ ఈతాప నరసింహ యారా శ్రీశైలం మహమ్మద్ అఫ్రోజ్ పోలేపాక బిక్షపతి పోలేపాక సత్యనారాయణ భరణి నరసింహ పల్లెర్ల బిక్షపతి రమేష్ రణదేవ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యంలో కోతలు లేకుండా కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

రైతులు పండించిన వరి పంటకు మిల్లర్ల కోతలు లేకుండా కొనుగోలు చేసేలా ప్రభుత్వం చూడాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సల్లోని గూడెం మార్కెట్లో పోసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణ మారుస్తూ రైతుల పక్షపాతి చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్లో పోసి 25 రోజులు గడుస్తున్న నేటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇచ్చి పండిన పంటను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతుబంధు 15000 సంవత్సరానికి ఉచిత విద్యుత్ సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు యాదవ్ సింగల్ విండో చైర్మన్ సామ మోహన్ రెడ్డి సామ మధుసూదన్ రెడ్డి తడక వెంకటేశం రాఘవరెడ్డి జగన్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లారెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణ కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులుగా (వర్కింగ్ ప్రెసిడెంట్) గా పట్టణ పరిధిలోని 11వ వార్డు బొమ్మాయిపల్లికి చెందిన జిట్టా మల్లారెడ్డి నియమిస్తూ డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఈరోజు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాలుగా కార్యకర్త స్థాయి నుండి ఐ ఎన్ టి యు సి అధ్యక్షునిగా పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా వివిధ హెూదాలలో పనిచేసిన తనను గుర్తించి ఈరోజు జిల్లా కేంద్రమైన భువనగిరి (మున్సిపాలిటీ)పట్టణానికి ప్రతిష్టాత్మకంగా తనను వర్కింగ్ ప్రెసిడెంట్ గా (కార్యనిర్వాహక అధ్యక్షునిగా) నియమించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి గారికి, సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ కి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారికి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గారికి గౌరవ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

నవతెలంగాణ- వలిగొండరూరల్

ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. గురువరం మండలంలోని దుప్పల్లి గ్రామంలో నరిగే యాదయ్య అధ్యక్షతన వలిగొండ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న శాసనసభ ఎన్నికలలో తిరిగి మూడోసారి అధికారంలోకి రావడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పగటి కలలు కంటుందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు యువకులు మద్యానికి డబ్బులకు ప్రలోభాలకు గురి కాకుండా చైతన్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, మండల కౌన్సిల్ సభ్యులు బాలగోని సత్యనారాయణ, సలిగంజి వీరస్వామి, ఏల్లంకి మహేష్, బలికే మొగులయ్య, బోడిగె సుదర్శన్, కట్ల యాదగిరి,సుద్దాల సాయికుమార్, చేగురి పాపయ్య, తాలూకా యాదగిరి,కోయగుర రాములు, తదితరులు పాల్గొన్నారు.



అరవిందోలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అరవిందో జూనియర్ కళాశాల విద్యార్థినులు గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలు ఆడిపాడారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వలమల్ల రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయం బతుకమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిలివేరు దుర్గయ్య, డైరెక్టర్ కట్టెల లింగస్వామి, అధ్యాపకులు అంజయ్య, రాములు, శీనప్ప, నాగలక్ష్మీ మహేశ్, ప్రియాంక, సువర్ణ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి'

నవతెలంగాణ-వలిగొండ రూరల్

కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని బూత్ స్థాయి మండల ఇంచార్జ్ కుంభంశ్రీరాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ప్రొద్దటూరు, ఏదుళ్లగూడెం, మాందాపురం, నాతాళ్లగూడెం, అక్కంపల్లి, లింగరాజుపల్లి, లోతుకుంట, మొగిలిపాక, కేర్చిపల్లి గ్రామాలలో బూత్ కమిటీలు ఏర్పాటుచేసుకుని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,ఉలిపె మల్లేశం, బెలిదె నాగేశ్వర్, గరిసె రవి, బోళ్ల శ్రీనివాస్ ,బద్దం సంజీవ రెడ్డి,పల్లెర్ల సుధాకర్, కాసుల వెంకన్న, దేశి రెడ్డి వీరారెడ్డి, పల్సం బాలరాజు,సుక్క కిషన్, నిమ్మల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సునీత గెలుపుకోసం కలిసికట్టుగా పనిచేయాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సునిత గెలుపు కొరకు ప్రతి కార్యకర్త కాల్సికట్టుగా పనిచేయాలని, ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట. మల్లేశం అన్నారు. ఆలేరు మునిసిపాలిటీ 12వ వార్డు పార్టీ యూత్ సమావేశం, నియోజకవర్గం సెక్రటరీ జనరల్ వస్పరి శివకుమార్ ఆధ్వర్యంలో వార్డు యూత్ అధ్యక్షులు కొదిమల ఎలేందర్ అధ్యక్షతన నిర్వహించి మాట్లాడారు. అనంతరం పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి. వెంకటేష్, ఆత్మ చైర్మెన్ జల్లి. నర్సింహులు, పట్టణ యూత్ అధ్యక్షులు పూల. శ్రావణ్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు.షాబొద్దీన్, గొంగిడి యువసేన అధ్యక్షులు జూకంటి.వెంకటేష్, దయ్యాల సంపత్, సీస ప్రవీన్, ఆలేటి అనిల్, బోడ మహేష్, మహమూద్, భరత్, అష్ను , ఈశ్వర్, శ్రీధర్, వెంకటేష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన గుట్ట ఆటో డ్రైవర్లు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలోని కొండపైకి ఆటోలు నడుపుకునే ఆటో కార్మికులు గురువారం ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ 300 కుటుంబాలు 600 రోజులుగా ఆందోళన చేపడుతున్న వారికి న్యాయం చేయడంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విఫలమైందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వారికి న్యాయం చేస్తామని ప్రకటించారు పార్టీలో చేరిన వారిలో ఆటో యూనియన్ నాయకులు బాకీ మొగులయ్య ,టిఆర్ఎస్ కె.వి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది దేవేందర్ మన్సూర్ పాషా తో పాటు భారీ ఎత్తున ఆటో కార్మికులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల శ్రవణ్ కుమార్ రెడ్డిని టిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శిగా డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి నియమించారు. గత కొంతకాలంగా పార్టీకి సేవలు అందించిన గాను తన సేవను గుర్తించి పదివి అప్పజెప్పిన స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి సమస్యల పట్ల పార్టీ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు రవీందర్ గౌడ్, మోత్కుపల్లి నవీన్ కుమార్, భగత్ సింగ్ మహేందర్, శరత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఎన్నికల్లో ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్రంలో వచ్చేనెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపిని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీఆర్ఎస్ పార్టీలను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి కోరారు. మండలంలోని సిరిపురం గ్రామంలో గురువారం నిర్వహించిన సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అనేక హామీలిచ్చి ఆ హామిలను నెరవేర్చకుండా కొత్త హామీలు ఇస్తూ ప్రజలను మోసగిస్తున్న బీఆర్ఎస్‌ను ఓడిస్తేనే ప్రజలకు విముక్తి కలుగుతుందన్నారు. కెసిఆర్ తన పాలనపై తనకు తానే గొప్పలు చెప్పుకోవడం తప్ప, ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు ఊరికో కోడి.. ఇంటికో ఈకలాగా ఉన్నాయన్నారు. ఉద్యోగాల నియామకాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే పాలకులను గద్దె దించడానికె ఎన్నికలే సరైన ఆయుధమని ఓటు అనే ఆయుధంతో బిజేపి, బిఆర్ఎస్ నూ ఓడించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఏం) పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, ఎంపిటిసి బడుగు రమేష్, మాజీ సర్పంచ్ రాపోలు భాస్కర్, అంబటి సురేందర్ రెడ్డి, కూనూరు వెంకటేశం, దోమలపల్లి నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగతో సంప్రదాయ వికాసం



నవతెలంగాణ-భువనగిరి

బతుకమ్మ పండుగతో ప్రజల్లో మానవత్వం, సంప్రదాయ వికాసం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మారుతా దేవి తెలిపారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయా శాఖల ఉద్యోగ సంఘం భువనగిరి న్యాయవాదుల సంఘం, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో బతుకమ్మ ఆటను మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది. , అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి కవిత, మహిళా న్యాయవాదులు నాగేంద్రమ్మ, సంతోష, హరిప్రియ, వర్షిక, బిందు, కోర్టు మహిళా సూపరిండెంట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శి వెంకట్ రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

ఐదు ఏండ్లలో 5వేల కోట్లతో అభివృద్ధి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఐదు వేల కోట్లతో ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు.గురువారం ఆలేరు గుండాల మండలంలోని శారాజీపేట మాసన్ పల్లి గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు కార్యకర్తలు బి ఆర్ ఎస్ లో చేరారు ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రాతినిధ్యం వహిస్తున్న కోమిటిరెడ్డి వెంకటరెడ్డి ఆలేరు నియోజకవర్గం లక్ష రూపాయల కూడా కేటాయించా లేదని విమర్శించారు.బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆలేరు సస్యశ్యామలం అయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండాల మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ ,ఆలేరు అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ,నాయకులు రచ్చ రామ్ నరసయ్య ,సంఘీ వేణుగోపాల్ ,పాండరి గౌడ్ రవి గౌడ్ పాల్గొనగా పార్టీల చేరిన వారిలో దయ్యాల మురళి ,తిరుమలేష్, పుట్ట శేఖర్, గడ్డం బాబు, యాదయ్య ఉన్నారు.

హామీల అమలుపై సమాధానం చెప్పాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



సీఎం కెసిఆర్ గత ఎన్నికల మేనిఫెస్టో లోని వాగ్దానాలను అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ బొమ్మలరామారం మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ గత మేనిఫెస్టోలోని వాగ్దానాలు నేటికి ఎందుకు అమలు చేయలేదని అన్నారు. ఇప్పుడు కొత్త హామీలతో ప్రజల ను ఏమర్చాలని చూస్తున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన హామీల అమలుకు 10పదేండ్లుగా ఎదురుచూసిన ప్రజలు ప్రభుత్వంపై నమ్మకాన్ని విశ్వాసాన్ని కూలిపోయారని ఎమ్మెల్యేలకు జీతభత్యాలు పెంచడంపై ఉన్న చిత్తశుద్ధి ఉద్యోగులపై లేదని విమర్శించారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ బి ఆర్ స్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శుక్రవారం | అక్టోబర్ 20,2023 | www.navatelangana.com

భారీ మెజారిటీతో గెలిపించండి: మన్వితారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక భువనగిరి మున్సిపాలిటీలో గల 1వ వార్డులో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించగలరని పైళ్ల శేఖర్ రెడ్డి కూతురు పైళ్ల మన్వితా రెడ్డి గురువారం ఇడ్లీటి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ కుషంగాల ఎల్లమ్మ రాజు, కడారి వినోద్, జంగయ్య, సున్నం వెంకటేష్, టౌన్ యువజన విభాగం అధ్యక్షుడు పెంట నితీష్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, ఇండ్ల శ్రీను, అజయ్, శివ, వనజ నాయకులు పాల్గొన్నారు.

60 లీటర్ల సారా, రెండు బైకులు స్వాధీనం

నవతెలంగాణ -హుజూర్ నగర్

మఠంపల్లి పోలీసులు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది డిటిఎఫ్ సూర్యాపేట ఎన్‌ఫోర్స్‌మెంట్ నల్లగొండ సంయుక్తంగా మఠంపల్లి మండల పరిధిలోని తండాలలో గురువారం దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున రెడ్డి విలేకరులకు తెలిపారు మండల పరిధిలోని బిల్యా నాయక్ తండ కొత్త తండా రామచంద్రపురం తండా సుల్తాన్ పురం తండా లో జరిగిన దాడులలో 60 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని మూడు వేల లీటర్ల బెల్లం పాకం ధ్వంసం చేశారు. అదే విధంగా రెండు బైకులను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు.సిబ్బందిని దూషించినందుకు దీరావత్ విజయ బానోత్ సాల కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ దాడుల్లో మఠంపల్లి ఎస్సై బాలకృష్ణ ఎక్సైజ్ జగన్మోహన్ రెడ్డి దివ్య వెంకన్న సిబ్బంది రవి, నాగరాజు, ధనుంజయ ,నాగయ్య ,నరేష్ ప్రవీణ్ పాల్గొన్నారు.

కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

- యథేచ్ఛగా నిర్మాణాలు
- భూ కబ్జా దారుల వెనుక ఉన్నదెవరు
- 817 సర్వే నెంబర్ ఆక్రమణ
- ఎస్సీ స్టడీ సర్కిల్ కు కేటాయించిన స్థలంలో కట్టడాలు
- కమిషనర్ ఆదేశాలు బేఖాతర్
- నిద్రావస్థలో రెవెన్యూ అధికారులు.



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని పాత జాతీయ రహదారికి అత్యంత సమీపంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అధికారుల సాక్షిగా.. కబ్జాకు గురవుతోంది. ఈ తతంగమంతా తెలిసి కూడా చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి, రాజకీయ అండదండలతో కబ్జాదారులు చెలరేగిపోతున్నారు. జిల్లా కేంద్రంలో భూముల విలువలు ఆకాశాన్నంటుతుండడంతో అందరి దృష్టి ఇటువైపే కేంద్రీకృతమవుతోంది. అయితే రాజకీయ నాయకుల అండతో కబ్జాదారులు అధికారులపై ఒత్తిళ్లు తెస్తూ తప్పుడు రికార్డులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో పట్టణ నడిబొడ్డున భూముల ఆక్రమణ యథేచ్ఛగా సాగుతోంది. అయితే ఇంత పెద్ద ఎత్తున కబ్జాల పర్వం కొనసాగుతున్నప్పటికీ అధికారులు ఆశించిన రీతిలో స్పందించక పోవడం అనుమానాలకు తావిస్తోంది. పట్టణంలోని సద్దుల చెరువు కట్టా కు అనుకోని ఉన్న జేజే నగర్ లోని నవోదయ హాస్టల్ ప్రక్కనే 817 సర్వే నెంబర్ లో ఎకరం 20 గుంటల ప్రభుత్వ భూమి ఉండేది.కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆనాటి ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచన మేరకు ఈ సర్వే నెంబర్ లో ఎస్సి హాస్టల్ నిర్మించాలని అధికారులు ప్రతిపాదించారు. కానీ ఆ నాటి పరిస్థితుల దృష్ట్యా ఆ స్థలం బురద తో పాటు నడవడానికి వీలు లేని విధంగా భయానకంగా ఉండడంతో అక్కడ ఎస్సీ హాస్టల్ నిర్మాణ ప్రతిపాదనలను విరమించుకున్నారు.ఇక అనంతరం ఎమ్మెల్యే గా జగదీష్ రెడ్డి గెలవడం సూర్యాపేట జిల్లా కావడంతో పాటు అభివృద్ధి వేగం అందుకోవడం వెనువెంటనే జరిగిన విషయం తెల్సిందే. ఇందులో భాగంగానే గత 2018 ఎన్నికలకు ముందు 817 సర్వే నెంబర్ లో కొంత భాగాన్ని కుమ్మరి సంఘం భవనానికి కేటాయించి నిర్మాణం కూడా పూర్తి చేసిన విషయం తెల్సిందే. ఇదే క్రమంలో 20 గుంటల స్థలంలో ఎస్సి స్టడీ సర్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని మంత్రి జగదీశ్ రెడ్డి భావించారు. అందుకు తగ్గట్టుగా ఆ స్థలంలో ఫౌండేషన్ వేయడంతో పాటు 20 గుంటల చుట్టూతా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు. కాలక్రమంలో ఎం జరిగిందో తెలియదు కాని ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్ కు కేటాయించిన స్థలం అన్యాక్రాంతమవుతూ వచ్చింది. ఇక్కడే మిగిలిన ప్రభుత్వ భూమి ని కొందరు కబ్జాకు పాల్పడ్డారు.దీంతో హైటెక్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కబ్జాదారులకు ఫలహారంగా మారుతున్నాయి. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.ఇటీవలే అధికార పార్టీకి చెందిన కొందరు ఈ భూమిని ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టగా వాటిని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు కూల్చివేశారు. కాగా పది రోజుల వ్యవధిలోనే మున్సిపల్ అధికారులు కూల్చివేసిన నిర్మాణాల స్థలంలో తిరిగి బహిరంగంగా పునర్నిర్మాణాలు చేపట్టడం గమన్హారం. అధికారులు, స్థానిక నాయకుల అండదండలతో రేయింబవళ్ళ నిర్మాణాలు చేపడుతూ కబ్జా కాలనీని సృష్టించారు. ఇంతా తతంగం జరుగుతున్న రెవెన్యూ అధికారులలో చలనం లేకపోవడం పట్ల వెల్లువెత్తుతున్నాయి.వారి అండదండలతో కొన్ని రోజులుగా కబ్జాదారులు ఇక్కడ రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దాదాపుగా ఎకరం 20 గుంటలు ఉన్న స్థలంలో ప్రభుత్వం కొన్నింటికి కేటాయించగా ఇక మిగిలిన స్థలం పూర్తిగా కబ్జా కు గురికావడంతో ఇండ్లు లేని నిరుపేదలు ఆ స్థలాన్ని తమకు కేటాయించి న్యాయం చేయాలని మంత్రి ని కోరుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం గజం ధర 25000 రూపాయలు నడుస్తోంది. ఎంతో 'కాస్ట్‌'భూమిని కబ్జాదారులు అప్పనంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్న తీరు పై ప్రజలు విస్తుపోతున్నారు.టి అక్రమార్కులను నిరోధించేందుకు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన ఆక్రమణకు గురైన సర్కారు భూములను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తన్ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నవతెలంగాణతో ముఖాముఖి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు తోడు 2014 ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఉప ఎన్నికల అనంతరం తను నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే సాధారణ ఎన్నికల్లో తన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు.

నియోజకవర్గ అభివృద్ధిపై మీ అభిప్రాయం ఏమిటి

2014కు ముందు నియోజకవర్గ పరిస్థితి గందరగోళం,అస్తవ్యస్తంగా ఉండేది. అనేకమంది ఫ్లోరైడ్ బారిన పడి జీవచ్ఛవాలుగా ఉండేవారు. ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ మునుగోడు ఎన్నికల ప్రచార సభకు వచ్చిన సందర్భంలో ఫ్లోరైడ్ భూతాన్ని పారదోల్తానని మాట ఇచ్చిండు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. చౌటుప్పల్‌లో పైలాన్ కట్టుకున్నం. బట్లపల్లిలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినం. ప్రతి గ్రామానికీ ప్రతి ఇంటింటికీ పరిశు భ్రమైన కృష్ణా నీళ్లను అందించి ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టినం. తాగు నీళ్లతోపాటు సాగునీటి నందించేందుకు రూ.2 వేల కోట్లు మంజూరు చేసుకొని 20 టీఎంసీల నీటి సామర్థ్యం కలిగిన చర్లగూడెం,లక్ష్మణాపురం ప్రాజెక్టుల పనులు చేపట్టినం.నియోజకవర్గంలో ఐదు రెసిడెన్షియల్ స్కూళ్లను, 12 సబ్ స్టేషన్లను, గిరిజన ఆశ్రమ పాఠశాలను చౌటుప్పల్‌లో వంద పడకల ఆసుపత్రిని, చండూరులో రెవిన్యూ డివిజన్‌ను, చండూరు చౌటుప్పల్ పట్టణాలను మున్సిపాలిటీలను ఏర్పాటు చేసుకున్నాం.ప్రజలు ఆచర్యపోయే విధంగా అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు.

మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి పై మీ అభిప్రాయం

రాజగోపాల్ రెడ్డి ఈ ప్రాంతంలో ఐదేళ్ల ఎంపీ,ఎమ్మెల్సీగా నాలుగున్నరేండ్లు ఎమ్మెల్యేగా పదవుల్లో ఉండి నాలుగు అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేయలేకపోయారు. రూ.4వేలు తీసుకురాలేకపోయారు. నాలుగు తట్టల మట్టిని తీయలేకపోయారు. మోసపు మాటలతో గెలుపొంది కాంట్రాక్టు డబ్బుల కోసం ఎమ్మెల్యే పదవిని అంగట్లో పెట్టి అమ్ముకున్నారు. ఉప ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. తిరిగి మళ్లీ చూడకుండా వెళ్లిపోయాడు. మళ్లీ ఏం ముఖం పెట్టుకొని సాధారణ ఎన్నికలకు వస్తారో చూడాలి.

బీఆర్ఎస్ లో ఉన్న అసమ్మతి గలాలను ఏ విధంగా బుజ్జగిస్తారు

బీఆర్ఎస్‌లో అస్సమ్మతే లేదు. కొంతమంది నాయకులు తనకే టికెట్ ఇవ్వాలని కోరారు. వారిది న్యాయమైన కోరికే .ఎవ్వరు తప్పు పట్టడానికి వీల్లేదు.ఎవరికి టిక్కెట్ ఇవ్వాలన్నది అధిష్టానం చూసుకుంటుంది. ఎవర్ని అభ్యర్థిగా నిర్ణయించినా అందరూ కలిసే పార్టీ కోసం పని చేయాల్సి ఉంటుంది. నాకు కాకుండా ఎవరికి టికెట్ ఇచ్చినా నేను పనిచేసే వాడినే . కేసీఆర్ మరో మారు ముఖ్యమంత్రి కావాలన్నదే మా అందరి నిర్ణయం.

మీకు ప్రత్యర్థి అభ్యర్థి ఎవరు అనుకుంటున్నారు

బీఆర్ఎస్ కు ప్రత్యర్థులు ఎవరు లేరు. ప్రతిపక్ష పార్టీల నుంచి పోటీ చేసే కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు ఇద్దరు కాంట్రాక్టర్లే వారికి కాంట్రాక్టుల కోసం పదవులు కావాలి. ప్రజలతో కాంటాక్ట్‌లో ఉండడం కోసం తనకు పదవి కావాలనుకుంటున్నాను. మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మునుగోడును అన్ని రంగాల్లోనూ మరింత అభివృద్ధి చేస్తాను.

ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చారా

ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలల్లో 80శాతం పైగా నెరవేర్చాను. 2018 నుంచి పేరుకుపోయిన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేసేందుకు కృషి చేశాను. సమయం తక్కువ ఉంది. సమస్యలేమో బారెడున్నాయి. అయినా మూటల కొద్ది నిధులు తీసుకొచ్చి పండుగ వాతావరణం లాగా గ్రామాల్లో సీసీరోడ్లు, డబుల్ రోడ్లు, అంతర్గత రోడ్లు, విద్యుత్ సబ్ స్టేషన్లు గ్రామపంచాయతీ సొంతభవన నిర్మాణాలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశాను.

నియోజకవర్గ ప్రజలకు మీరు చేసే సూచన ఏమిటి

అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాంట్రాక్టులు చేసుకునే వారిని గెలిపించకుండా నియోజకవర్గ అభివృద్ధిని పరితపిస్తే వ్యక్తులను గెలిపించాలి. తను 2018లో ఓడిపోయినా అనునిత్యం నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజల మధ్యనే ఉన్నాను. కాంగ్రెస్, బీజేపీలవి ఆపదమొక్కుల హామీలు మోసపోతే గోసపడతారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తా.

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి



నవతెలంగాణ-దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు.రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఈవీఎంల భద్రత,డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్ర ఏర్పాటుకు ప్రతిపాదిత భవనాలను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, అధికారులతో కలిసి పరిశీలించారు. గురువారం జిల్లా కలెక్టర్ దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి దొంతి నేని వెంకట నర్సమ్మ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈవీఎం ల భద్రతకు గదులు, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. రిషిప్షన్ కేంద్రం ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ ల ఏర్పాటుపై చుట్టూ తిరిగి పరిశీలించారు. బారికేడ్ల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో ఎన్నికల ప్రక్రియ చేపడుతున్న రోజులలో ముందస్తుగా ఆయా విద్యాసంస్థల యాజమాన్యంకు తెలియపర్చి, ఆ రోజుల్లో పాఠశాలకు సెలవులు ఇచ్చేలా చూడాలన్నారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, అదనపు ఈవీఎం లతో సహా భద్రపర్చడానికి సరియైన హాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో సువిధ,సి.విజిల్,సహాయ వ్యయ పరిశీలన,అకౌంటింగ్ టీమ్, వీవీటీ టీమ్ ల ఏర్పాట్ల ను పరిశీలించి నామినేషన్ లు దాఖలు చేసేప్పుడు పాటించ వలసిన నిబంధనలు పై సూచనలు చేశారు. ఆయన వెంట ఆర్డీఓ దేవరకొండ ఎన్నికల రిటర్గ్ అధికారి శ్రీ రాములు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, డి.ఎస్.పి గిరి బాబు, తాసిల్దారు సంతోష్ కిరణ్, సీఐ నాగభూషణం రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి : వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ రోడ్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాములు ఆధ్వర్యంలో నకిరేకల్ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు సంపంగి రాజు, సంపంగి ప్రసాద్, దండుగుల మహేష్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రానున్న ఎన్నికల్లో తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సత్వర వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో సత్వర వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో డాక్టర్ సుబ్బారావు వైద్యశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి హాస్పిటల్లో వారు ప్రారంభించి మాట్లాడారు. పట్టణ ప్రాంత ప్రజలు సుదూర నగరాలకు వెళ్లకుండా అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి చేస్తున్న పట్టణ ప్రాంత వైద్యులను అభినందించారు. ఆపద సమయంలో వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వైద్యులను సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని కొనియాడారు. స్వాతి వైద్య శాల ఏర్పాటు చేసిన వైద్యులు డాక్టర్ నర్సింగ్ రంజిత్ డాక్టర్ స్వాతి జ్యోతిర్మయి లను వారు అభినందించారు. వైద్యశాలలో అందుబాటులో ఉండే సౌకర్యాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యశాల యాజమాన్యం ఎమ్మెల్యే లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీపతి రెడ్డి ,డాక్టర్ ప్రమీల, డాక్టర్ ఏ రామారావు, డాక్టర్ ప్రసాద్ ,డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చేనేత పరిశ్రమ, కార్మికుల అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలి

- తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ పార్టీలు చేనేత పరిశ్రమ, రక్షణ, కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం మేనిఫెస్టోలో చేర్చాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కోరారు. గురువారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం దొడ్డి కొమురయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ ప్రతి చేనేత మగ్గం ఉన్న చేనేత కార్మికుడికి రూ.10 లక్షలు పెట్టుబడి సహాయం చేనేత బంధు ప్రకటించాలని కోరారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు జరిపి సంఘాల బలోపేతానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని,చేనేత సహకార సంఘాల కార్మికుల రుణాలను మాఫీ చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో చేనేత వస్త్రాల ఉత్పత్తి, కేంద్రం ఏర్పాటు, చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాలను కొనుగోలు చేయడం కోసం ప్రభుత్వమే ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో చేనేత వస్త్ర కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి కావలసిన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారా ఉత్పత్తి చేయించాలని, చేనేతపైన ఉన్న జీఎస్టీ ని రద్దు చేయాలి, చేనేత సహకార సంఘాలకు ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టొద్దని అన్నారు. చేనేత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద భీమా, జీవిత భీమా, ఇల్లు, వర్క్ షెడ్డు నిర్మాణం కొరకు రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు రెండు వందల యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటినీ వివిధ రాజకీయ పార్టీలన్నీ మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, సంఘం సీనియర్ నాయకులు కర్నాటి లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆలుగొండ మధు, జిల్లా నాయకులు ఏల శ్రీనివాస్, గడ్డం దశరథ, జిల్లా దేవదానం , రాపోలు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'గొంగిడి సునీతను గెలిపించాలి'



నవతెలంగాణ-బొమ్మలరామారం

వచ్చే ఎన్నికల్లో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిను భారీ మెజారిటీతో గెలిపించాలని తిరుమలగిరి సర్పంచ్ సునావత అశోక్ నాయక్ అన్నారు. బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునావత అశోక్ నాయక్ మట్లాడారు. పార్టీ కార్యకర్తలు సైనికులగా ప్రచారం చేసి సునీతను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొలగోని వెంకటేష్ గౌడ్ ఎంపీపీ చిమ్ముల సుదీర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గూదె బాలనర్సింహ్మా, ఉప సర్పంచ్ శేకర్, నాయకులు కుమార్, రామకృష్ణ ఉపేందర్, రాజు యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అసమర్థపాలనకు నిదర్శనం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపల్‌లో డ్రైనేజీలు, రోడ్లు అస్తవ్యస్తంగా మారిపోవడంతోనే బీఆర్ఎస్ అసమర్థపాలనకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని ఆర్‌బీ నగర్, హన్మన్వాడ, సంజీవ్ నగర్ కాలనీల్లో పర్యటించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి గానీ, అధికార పార్టీ నుండి గెలిచిన కౌన్సిలర్లు ఇప్పటి వరకూ వార్డుల్లో సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల శివ, గీస కొండల్, ఎర్రబెల్లి నాగరాజ్, శివ ప్రసాద్, శ్రీరామ్ , కుమార్ ,నగేష్, తోటకూరి రాము, నవీన్, వెంకటేష్, తుమ్మల నగేష్, వంతు సన్నీ, పట్నం కపిల్, కృష్ణ చారి, గిరి చారి, ఉషా కిరణ్, రమేష్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు,వార్డు సభ్యులు సుర్వి చంద్రకళవెంకటేశం గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి గురువారం రాజీనామా చేశారు.బీఆర్ఎస్ పార్టీకి గత 15 సంవత్సరాలుగా పార్టీ బలోపేతం కోసం ఎన్నో రకాలుగా పని చశానని వారు చెప్పారు. కానీ కొందరి స్వార్థపు రాజకీయాల వల్ల గ్రామంలో పార్టీకి నష్టం జరుగుతుందని సుర్వి వెంకటేష్ గౌడ్ తెలిపాడు.గ్రామంలో పార్టీ ఎదుగుదల కోసం చాలా కష్టపడ్డానని అయన చెప్పారు.

పిడమర్తి రవికి సీటు కేటాయించాలి

- ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మెన్ రమేష్

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్ర సాధనలో,కీలక పాత్ర పోషించిన,విద్యార్థి ఉద్యమ నాయకుడు ఓయూ జెఎసి ఫౌండర్ డాక్టర్ పిడమర్తి రవికి తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మెన్ మిట్టగడుపుల రమేష్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి ప్రాంతం రాజకీయంగా చైతన్యం ఉన్న ప్రాంతమన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన పిడమర్తి రవి తుంగతుర్తి ప్రాంతం నుండి ఎన్నికల బరిలోకి దిగితే విజయం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సహాయ సహకారాలతో పిడమర్తి రవి తెలుపుతథ్యమని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తుంగతుర్తి స్థానాన్ని పిడమర్తి రవికి కేటాయించాలని కోరారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి



- కలెక్టర్ ఎన్వి కర్ణన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇవిఎం ల భద్రత,డిస్ట్రిబ్యూషన్ రిసె ప్షన్ కేంద్ర ఏర్పాటుకు ప్రతిపాదిత భవనాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. గురువారం జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మిర్యాలగూడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లను పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఇవిఎం ల భద్రతకు గదులు, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. రిషిప్షన్ కేంద్ర ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ ల ఏర్పాటుపై చుట్టూ తిరిగి పరిశీలించారు. బ్యారికేడ్ల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో ఎన్నికల ప్రక్రియ చేపడుతున్న లో రోజులు ముందస్తుగా ఆయా విద్యాసంస్థల యాజమాన్యం కు తెలియపర్చి, ఆ రోజుల్లో పాఠశాలకు సెలవులు ఇచ్చేలా చూడాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, అదనపు ఇవిఎం లతో సహా భద్రపర్చడానికి సరియైన హాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ .వి.యం ల భద్ర పరచు స్ట్రాంగ్ రూం వద్ద,భవనం వద్ద పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇవిఎం కమీషనింగ్ కి అనువైన హాల్ చూడాలన్నారు.పోలింగ్ స్టేషన్ వారీగా నంబర్ లతో ఆయా స్ట్రాంగ్ రూం లలో భద్ర పరచాలని, పరిశుభ్రం గా తయారు చేయాలని,వాహనాల పార్కింగ్, రిసెప్షన్ కు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. అనువుగా ఉండుటకు భవనాలకు ఏమైనా తాత్కాలిక మార్పులు చేపడితే, ఎన్నికల ప్రక్రియ తర్వాత యదాస్థితి తిరిగి అప్పగించాలన్నారు.అర్.డి.ఓ లో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం ల్లో ఏర్పాటు చేసిన సువిధ,సి.విజిల్,సహాయ వ్యయ పరిశీలన,అకౌంటింగ్ టీమ్,వి.వి.టి.టీమ్ ల ఏర్పాట్ల ను పరిశీలించి నామినేషన్ లు దాఖలు చేసేప్పుడు పాటించ వలసిన నిబంధనలు పై సూచనలు చేశారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ అర్.డి.ఓ,నియోజక వర్గ అర్. ఓ చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ రావు, తహశీల్దార్ లు హరి బాబు, డి.ఎస్.పి వెంకట గిరి, పంచాయతీ రాజ్ ఈ.ఈ మాధవి లు ఉన్నారు.

కుటుంబ పాలన గురించి మాట్లాడటం విడ్డూరం

- రాహుల్ కు ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతనే
- కుంభకోణాలకు , అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్
- బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం
- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అసలు అధ్యక్షుడు ఖర్గే ను మూలన పడేసిన గాంధీ కుటుంభం కుటుంబ పాలన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఎద్దేవా చేశారు.గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.రాహుల్‌కు ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతనే అని పేర్కొన్నారు. కుంభకోణాలకు , అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాహుల్ గాంధీ మాటలు విని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పగలు దొంగతనం చేస్తూ దొరికి పోయిన పగటి దొంగ రాసిచ్చిన స్క్రిప్టును రాహుల్ చదువుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల ఖర్చు రూ.లక్ష కోట్ల లోపే ఉంటుందని, అలాంటప్పుడు లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ ఎలా అంటారని ప్రశ్నించారు. ఇంత అవినీతి జరిగితే ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ బస్సుయాత్ర తుస్సుమనడం ఖాయం అన్నారు .సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణ అన్నారు.మోడీ దయా దాక్షిణ్యల మీద బతుకుంది గాంధీ కుటుంభం అన్నారు.బోఫోర్స్ కేసులో పీకల లోతు కూరుకు పోయిన చరిత్ర గాంధీ కుటుంబానిదని విమర్శించారు. గుజరాత్ ఎన్నికల్లో అటువైపు చూడకపోవడమే కాంగ్రెస్, బిజెపి ల లాలూచీ రాజకీయాలకు నిదర్శనమన్నారు.తెలంగాణ ప్రజలకు చెప్పుకోవడానికి ఏమీ లేక నే నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతుండ్రు అని మండి పడ్డారు.కాంగ్రెస్ నేతలకు జ్ఞానం, విజ్ఞానం, విచక్షణ లేదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ తో కాంగ్రెస్ బ్రతుకు నాశనం అయింద నే అవాకులు చవాకులు పలుకుతున్నారని అన్నారు.కేసీఆర్ మీద మాట్లాడటం అంటే సూర్యుడి మీద ఉమ్మివేయడమే అన్నారు. కేసీఆర్ వల్లే తెలంగాణ సస్యశ్యామలం అయిందన్నారు. ఏ యాత్ర ను చివరి వరకు ముగించిన చరిత్ర రాహుల్ కు లేదన్నారు.ఏ యాత్రలు బీఆర్ఎస్ జైత్రయాత్ర ను అపలేవన్నారు. తెలంగాణాలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు.కర్ణాటకలో ప్రజలకిచ్చిన హామీలన్నీ వందరోజుల్లోనే బొందపెట్టిన పార్టీ కాంగ్రెస్ అయితె,మ్యానిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ప్రభుత్వం కేసిఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు ఐదుగంటల కరెంట్, రైతులు పండించిన ధాన్యం కూడా కొనలేమని చేతులెత్తేసిన చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.రైతులకు 24 గంటలు నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తూ.. తెలంగాణలో సాగును సంబురంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ది అన్నారు.ఈ సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్, జిల్లా గ్రంధాల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో కుటుంబ సభ్యుల పర్వం

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాలోని భువనగిరి నియోజకవర్గంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారంలో కుటుంబ సభ్యుల పర్వం ప్రారంభమైంది. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భార్య పైళ్ల వనిత కూతురు మన్వితారెడ్డి ప్రచారంలో తల మునకలయ్యారు. వనిత ఇప్పటికే బతుకమ్మ పండుగనాడు బతుకమ్మ తీసుకొని మహిళలతో భువనగిరి వలిగొండ మండలాలలో పర్యటించి కలిసి ఆడారు. మన్వితారెడ్డి భువనగిరి పట్టణంలో జోరుగా పర్యటిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి తన తండ్రి శేఖర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదే తరహాలో కాంగ్రెస్ అభ్యర్థి తనేనంటూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన కుటుంబ సభ్యులను ప్రచారంలో దింపారు. కొడుకు శ్రీరామ్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డిలు నాలుగు మండలాల్లో పర్యటించి బూత్ స్థాయి కమిటీలు చేయవలసిన పనిని వివరిస్తున్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పైళ్ల శేఖర్ రెడ్డిలు సమీకరణలపై దృష్టి పెట్టారు. ఇప్పటికే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ పోచంపల్లిలో పెద్ద ఎత్తున సమీకరణలు చేసుకోగా, పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి మండలం, పట్టణం, బీబీనగర్ మండలంలో సమీకరణలపై దృష్టి పెట్టారు. అసమ్మతి వాదులను గుర్తించి వారిని బుజ్జగిస్తున్నారు. బిజెపి అభ్యర్థి తనేనంటూ గూడూరు నారాయణరెడ్డి ప్రచారం నిర్వహిస్తూ తన తమ్ముడు నరోత్తం రెడ్డిని అంతర్గత ప్రచారానికి పంపించారు.

ప్రచారానికి కుటుంబ సభ్యులకే పెద్దపీట

శాసనసభ ఎన్నికలలో ఉన్నత స్థాయిని నాయకులను మహాసభల కు పిలిపించి ప్రచారం నిర్వహించుకుంటున్న క్షేత్రస్థాయిలో కుటుంబ సభ్యులనే ప్రచారానికి పంపిస్తున్నారు. తమ కుటుంబ సభ్యులతో పాటు బంధు గణాన్ని కూడా రంగంలోకి దింపడానికి పూర్తి స్థాయిలో రంగం సిద్ధం చేసుకున్నారు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆచితూచి అడుగు వేస్తున్నారు మండలానికి ఇద్దరిని తన బంధు వర్గాన్ని నియమించుకొని గత ఎన్నికల సందర్భంగా మాదిరిగానే ఈమారు ఎన్నికల్లో కూడా ప్రచారం తలపెట్టారు. ఇద్దరూ ఎప్పటికప్పుడు మండలాల్లో జరుగుతున్న పరిస్థితులను అంచనా వేయడానికి స్థానిక నాయకులతో ఒక టీములు తయారు చేసుకున్నారు. స్థానిక కౌన్సిలర్లను వార్డు మెంబర్లను అదే వార్డులో ప్రతిరోజు పర్యటించే విధంగా ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. కుల సమీకరణల కోసం కుల పెద్దలతో మాట్లాడడమే కాకుండా ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ఆ పార్టీలో ఉన్న కుల పెద్దలను ప్రచార నిమిత్తం ఉపయోగించుకుంటుంది.

మ్యాచర్ 17శాతం లోపు ఉండాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రైతులు విధిగా ధాన్యాన్ని శుభ్రం చేసి ఎండబెట్టి 17 శాతం లోపు మ్యాచర్ వచ్చే విధంగా చేసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని డీఆర్‌డీఓ కాలిందిని అన్నారు. గురువారం మండల పరిధిలోని నెమ్మాని గ్రామంలో ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల సమాఖ్య అధ్యక్షురాలు బుర్రి సుజాత డీఎస్ఓ వెంకటేశ్వర్లు , డి ఎం నాగేశ్వరరావు లతో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు లు ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చేముందు తాలు తూర్పలా పట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మ , ఎంపీడీవో యాదగిరి , ఏపీఎం డి. మైసేశ్వరరావు, ఏ పీ ఓ యాదయ్య ఆర్ ఐ తరుణ్ విజయ్ భాస్కర్ , పంచాయతీకార్యదర్శి రమేష్ , టెక్నికల్ అసిస్టెంట్ క్రిష్ణవేణి , సిసిఎస్ , ఏ ఈ ఓ విష్ణువర్ధన్ రెడ్డి, వివో ఏ నూర్జహాన్ పాల్గొన్నారు.

మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు మండలం శారాజిపేట గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు 100 మంది టిఆర్ఎస్ పార్టీలో గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, గొంగిడి. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు 100 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం మొత్తం గులాబీమయంగా మారిందని, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని అన్నారు. పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, బండపద్మ పర్వతాలు, మండల ఉపసర్పంచ్ కంతి మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్, మండల నాయకులు సెక్రటరి జనరల్ రచ్చ. రాంనర్సయ్య, మొరిగాడి. అశోక్ గౌడ్, వార్డు సభ్యులు దూడల. శ్రీదర్ గౌడ్, మండల షోషల్ మీడియా కన్వీనర్ మొరిగాడి. శ్రీనివాస్ గౌడ్, నియోజక వర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు కేమిడి. సిద్దేశ్వర్, యూత్ అధ్యక్షులు చిలుకు. ప్రశాంత్,సీనియర్ నాయకులు దయ్యాల. నమ్మన్న, దూడల ఎల్లయ్య, సందేపల్లి రామ్ నర్సయ్య, దూడల శ్రీను, నీరటి రామ్ నర్సయ్య, కార్యకర్తలు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తా

- డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఉన్నారు గురువారం రాజీవ్ భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య తో కలిసి ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్టానం ఇంకా ఎవరిని అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. ఎలాంటి ప్రతిపాదన మా దగ్గరకు రాలేదని. కార్యకర్తలు ఎవరు కూడా అయోమయానికి గురి కావొద్దని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉన్నదని,.రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరం పనిచేసే కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పగిడి రామ లింగయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,, పొదిలి శ్రీనివాస్ మండల అధ్యక్షులు కాకుమూరి బసవయ్య గౌడ్, మాలికాంతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిలి వెంకన్న, సీనియర్ నాయకులు ఆవుల బక్కా రెడ్డి, మేడ సురేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఇంజమూరి లలిత, ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్, ఎం ఎ సలీం,ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్, లింగయ్య యాదవ్, పుల్లెంల నరసింహ, కోట శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొడ్డు వీరయ్య, పోలగాని వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కుక్కల సురేష్, నారాయణ, వెంకటేశ్వర్లు, బొంగరాల కిరణ్, మట్టపల్లి శ్రీనివాస్ , గుండు శ్రీనివాస్, పోలిశెట్టి అజయ్ మోహన్ , విష్ణు గౌడ్ ,శ్రీను వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గొంగిడి సునీత గెలుపునకు కృషి



- మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

నవతెలంగాణ-బొమ్మలరామారం

రానున్న సాధారణ ఎన్నికల్లో గొంగడి సునీత మహేందర్ రెడ్డి గెలుపుకు నాయకులు, కార్యకర్తలు, కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ అన్నారు.గురువారం మండల పరిధిలోను బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు మద్దతుగానే వివిధ పార్టీలకు చెందిన యువకులు నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..అనంతరం మాట్లాడుతు.. అభివృద్ధి సంక్షేమ పథకాలను గడప గడప తిరుగుతూ వివరించాలన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందన్నారు.ఆలేరు ఎమ్మెల్యేగా గొంగడి సునీత మహేందర్ రెడ్డి ని మూడుసార్లు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ బాల్ నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ,డైరెక్టర్ ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ గుర్రాల లక్ష్మారెడ్డి, మైలారం రామకృష్ణ, నాయకులు కట్ట శ్రీకాంత్, జూపల్లి భరత్, గణేష్, నవీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపేందర్ ముదిరాజ్, సాయికుమార్, రాజు యాదవ్, తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ పిడమర్తి రవికి ఇవ్వాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చేదే మహేందర్

నవతెలంగాణ-అడ్డగూడూరు



తుంగతుర్తి నియోజకవర్గ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ను తెలంగాణ ఉద్యమకారుడైన పెడమర్తి రవికి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు చేదే మహేందర్ డిమాండ్ చేశారు. గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు: తుంగతుర్తి నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు 50వేలకు పైగా ఉండగా, మాల సామాజిక వర్గానికి చెందిన ఓట్లు 10 వేలు ఉన్నప్పటికీ అధిష్టానం రెండు దఫాలు మాల సామాజిక వర్గానికి టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమానికి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి లోకానికి నాయకత్వం వహించి తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన ఉద్యమ నాయకుడు పిడమర్తి రవికి ఈసారి తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించినట్లయితే నియోజకవర్గంలో ఉన్న మాదిగలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అక్కున చేర్చుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అధిష్టానం నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను, ప్రజలు, కార్యకర్తలు మద్దతు దృష్టిలో ఉంచుకొని పిడమర్తి రవికి టికెట్ ఇవ్వాలని కోరారు.



బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని 27వ వార్డు కు చెందిన ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ని వీడి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో 20మంది యువకులు బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన సభ్యులు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం లో పైళ్ల శేఖర్ రెడ్డి చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మేము పార్టీ లో చేరడం జరిగిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పైళ్ల శేఖర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని అన్నారు.పార్టీ లో చేరిన సభ్యులుఎండీ నాజిమ్, ఎండీ అజీజ్ ఎండీ ఖాజా,ఎండీ అన్వర్ ఎండీ అస్లాం,ఎండీ సైఫ్ ఎండీ జమీల్,ఎండీ అక్బర్, ఎండీ జాకిర్,ఎండీ మొయిజ్, ఎండీ నాయిమోద్దీన్ ఎండీ నొమన్ ఎండీ షౌకత్ ఎండీ ముజహిద్ ఎండీ అఖిల్,ఎండీ రహీం, ఎండీ జలీల్ ఎండీ ఇమ్రాన్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమర్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎండీ కాజమ్.మున్సిపాలిటీ కొ ఆప్షన్ మెంబర్లు సయ్యద్ అఫ్జల్ నిక్కత్ ఇక్బాల్ చౌదరీ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య నాయకులు ఎండీ అమీరొద్దీన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి కిరణ్ కుమార్ రచ్చ శ్రీనివాస్ రెడ్డి,వార్డు అధ్యక్షులు ఎండీ గఫ్ఫార్ 30వ వార్డు కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్ ఎండీ రహీమాన్ ఉపాధ్యక్షులు ఎండీ సాదేఖ్ అలీ ఎండీ ముజీబ్ పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో పని చేయాలి



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రానున్న సాదారణ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా క్షేత స్థాయిలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పని చేయాలనీ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు కోరారు, గురువారం పట్టణంలోని వాసవి భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ వచ్చిన తర్వాత గత పదేళ్లలో మున్సిపాలిటీ ప్రాంతాలు ఎంతో సుందరీకరంగా అభివృద్ధి చెందినదన్నారు, పట్టణంలోని ప్రధాన కుడలల్లో రోడ్లు వెడల్పు చేసి సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు..తెలంగాణ రాక ముందు, తెలంగాణ వచ్చిన తర్వాత అన్నిరితుల్లో పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు;" 10 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం పై క్షేత స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి వివరించలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జ్లు పాల్గొన్నారు.



ఒక్కసారి ఆశీర్వదించండి : కుంభం

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి

వలిగొండ మండలం పుట్టి పెరిగిన బిడ్డను మీ ప్రాంత వాడిని మీ సమస్యలపై అవగాహన ఉన్నవాడిని ఒక్కసారి నన్ను భువనగిరి ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంతమ్మ గూడెం ధోతి గూడెం జూబ్లిక్ పల్లి దంతూరు వంక మామిడి ధర్మ రెడ్డిపల్లి సల్లోనిగూడెం గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఉపాధి ఇండ్లు కాలుల ద్వారా వ్యవసాయానికి ప్రాజెక్టుల ద్వారా నీరు లభించాయని అన్నారు 2018 సంవత్సరంలో ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ప్రజలకే బాధ వచ్చినా నేనున్నానని ధైర్యం ఇచ్చి కరోనా కష్టకాలంలో అంబులెన్స్ ఆక్సిజన్ సదుపాయం కల్పించి పేద ప్రజలకు అండగా నిలిచామన్నారు. ధోతి గూడెం అంతమ్మగూడెం రసాయన పరిశ్రమల నెలకొల్పడం ద్వారా ఈ ప్రాంతం గాలి నీరు కలుషితమై పంటలు పండక ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాక మల్లేశం సామ మధుసూదన్ రెడ్డి సామ మోహన్ రెడ్డి తడక వెంకటేశం రాఘవరెడ్డి జగన్ రెడ్డి మల్లేశం లింగస్వామి, శంకరయ్య , పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాదరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ అన్నారు.తిరుమలగిరి మండలం గుండేపూరి,కన్నారెడ్డి కుంట గ్రామపంచాయతీలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికి తెలియపరచి నవంబర్ 30 తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిశోర్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అదేవిధంగా అక్టోబర్ నెల 29వ తేదీన తిరుమలగిరి మండల కేంద్రంలో జరుగనున్న సీఎం కెసీఆర్ సభకు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల నాయకుల ధూపటి రవీందర్ ,తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు తిరుమణి యాదగిరి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు యాకుబ్ నాయక్,గ్రంథాలయ చైర్మన్ మోడేపు సురేందర్,కౌన్సిలర్ బత్తుల శ్రీను,వేణు గోపాల్ రెడ్డి, కడారి స్టాలిన్,సర్పంచ్ లు పాక రేణుకా వెంకన్న,లకావత్ శ్రీను, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పానుగంటి నర్సింహ రెడ్డి,తోటకూరి రమేష్,ఉపసర్పంచ్ జాని,సూరి గౌడ్,చారి, పొన్నం వెంకన్న ,దాచేపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లఘు చిత్రం పోస్టరావిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన సిరిసాల యాదగిరి ఎస్ఎ ప్రొడక్షన్స్ ద్వారా 10 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న "సురా59" అనే లఘు చిత్రం పోస్టర్ ను బుధవారం రాత్రి కేతేపల్లి గ్రామంలో విడుదల చేశారు. చిత్ర డైరెక్టర్ సుగ్రీవులు(సుగ్గు) మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకునే యువత జీవితాల్లో జరిగే దుష్పరిణామాలు గురించి తెలియజేసే విధంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని, షూటింగ్ త్వరలోనే ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరే హేమలత యాదయ్య, ఉపసర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు పెరికేటి జగన్, బీజేపి కార్యకర్తలు పగిళ్ళ ఈదయ్య, వడ్లకొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వడ్లకొండ ప్రవీణ్, అభి, రాఘవ, వంశి, గిరి, క్రిష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.



వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలోని మీనా నగర్ కాలనీలో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదస ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. వీర శివాజీ యూత్ అధ్యక్షుడు సూదగాని రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీర శివాజీ యూత్ సభ్యులు పచిమట్ల రాజు, పొత్నక్ సన్నీ, కుసుమ సాయి తేజ, మాదాసు ఋత్విక్, పట్నం ప్రణయ్, సాయి చరణ్, సాయి కిరణ్, సోను, హరీష్, శ్రీ గణేష్, వరుణ్, పరిమళ్ రాజ్ లు పాల్గొన్నారు.



హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణ కేంద్రంలోని హంస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలో శిక్షణ పొందిన మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కందుల లక్ష్మి, పల్లివాడ గ్రామానికి చెందిన దండిగ శోభ లకు గురువారం తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్, హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్ ఉచితంగా కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.కె చాంద్ మాట్లాడుతూ కుట్టు మిషన్ లో శిక్షణ పొందడం ద్వారా పేద మహిళలు ఆర్థిక స్వహలంబన సాధిస్తారని, కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని ఆయన అన్నారు. సహాయం చేయుటకు దాతలు ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కందుల నరసింహ, దండిగ నరసింహ, మణి, హేమంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



డ్యాగల అంజయ్యకు ఘన నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మదనపల్లి మాజీ సర్పంచ్ డ్యాగల అంజయ్య 12వ వర్ధంతి పురస్కరించుకొని గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మదనపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు శ్రీహరి జెండా ఆవిష్కరించారు. ఆదివాబి సభ్యులు పద్మ రాజేశ్వరి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ప్రజాసంఘాల నాయకులు పద్మ సుదర్శన్, గుమ్మడి రమేష్, ధార యాదగిరి, సత్తన్న, కర్ర స్వామి, తమ్ముడి మీనయ, కడకంచి రమేష్, కుర్రి మార్కండేయ, గుండు నరేందర్, కోమ్మిడి గోపాల్ రెడ్డి, ఆర్ ఉదయ్, స్వామి, కృష్ణ పాల్గొన్నారు.

కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిక్షమయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆలేరు పట్టణంలో గురువారం అలేరు పట్టణంలోని రిపోర్టర్ కందుకూరి సోమయ్య తండ్రి కందుకూరి కొమరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ,పో రెడ్డి. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ వస్పరి. శంకరయ్య, మోటకొండూరు జెడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట. మల్లేశం, మాజీ అధ్యక్షులు, మొరిగాడి. వెంకటేష్, బహదూర్ పేట, మాజీ సర్పంచ్, జంపాల. దశరథ, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండే ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-భువనగిరి

ఖరీఫ్ ధాన్యాన్ని సివిల్ సప్లై జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి కొనుగోలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలో 312 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఎప్పటికప్పుడు ధాన్యము కొనుగోలుకు సంబంధించి గన్ని సంచులు కొరత లేకుండా చూడాలని ఇప్పటికే అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. తూకంలో తేమ చెత్త పేరిట అధిక మొత్తంలో తూకం వేస్తే, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోనున్నారు. గతేడాది అకాల వర్షాలతో ధాన్యము తడిసిపోవడంతో రంగు మారడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వ అధికారులు ముందస్తుగా గన్ని బస్తాలు తేమయంత్రాలు టెంట్లు సరైన తూకాలు తార్పాలీన్లు సిద్ధం చేసుకోవాలని సూచించిన పౌర సరఫరాల శాఖ సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతో పెద్ద ఎత్తున నష్టం జరుగుతూనే ఉంది. ప్రస్తుతం కూడా వాతావరణము ఉక్కపోతగా ఉన్న వర్షాలు కురిస్తే పరిస్థితి ఉంది కేంద్రాల వల్ల విద్యుత్ సౌకర్యం మంచినీరు తోపాటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-అడ్డగూడూర్



మండల పరిధిలోని బొడ్డుగూడెం, కంచనపల్లి మరియు డి రేపాక గ్రామాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బూత్ స్థాయి ఇంచార్జ్‌ల సమావేశంలో అడ్డగూడూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎం.పి పి దర్శనాల అంజయ్య, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మరియు పి.ఏ.సి.ఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూపార్టీ కార్యకర్తలు ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొడుతూ కెసిఆర్ నాయకత్వంలో అలాగే ఎమ్మెల్యే కిశోర్ కుమార్ సహకారంతో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసీ...ప్రతి ఒక్క గులాబీ సైనికుడు కిషోరన్న గెలుపుకొరకు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు చౌగొని సత్యం గౌడ్,పులపెల్లి జనార్ధన్ రెడ్డి,కుకునురు వెంకట్ రెడ్డి, వెంపల్ల రజిత నర్సిరెడ్డి,హన్మకొండ అనందాచరి, ఏళ్లంల వీర స్వామి,రేఖల ఇమ్మనియెల్, జహంగీర్,చీపురు అనిల్, చిప్పలపల్లి అంజయ్య,సూరారం రాజు, పోలేపాక అబ్బులు ,చిప్పలపల్లి సైదులు,నరేందర్, ద్రైద మోహన్ రెడ్డి,ముక్కామల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



భారీ మెజారిటీతో గెలిపించండి: మన్వితారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక భువనగిరి మున్సిపాలిటీలో గల 1వ వార్డులో బీఅర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించగలరని పైళ్ల శేఖర్ రెడ్డి కూతురు పైళ్ల మన్వితా రెడ్డి గురువారం ఇడ్లీటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బిఅర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ కుషంగాల ఎల్లమ్మ రాజు, కడారి వినోద్, జంగయ్య, సున్నం వెంకటేష్, టౌన్ యువజన విభాగం అధ్యక్షుడు పెంట నితీష్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, ఇండ్ల శ్రీను, అజయ్, శివ, వనజ నాయకులు పాల్గొన్నారు.



పాలస్తీనీయులపై దాడులను ఖండిస్తూ నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పాలస్తీనీయులపై, అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధోన్మాద దాడులను ఆపాలని, పాలస్తీన ప్రజలకు రక్షణ కల్పించాలని ఇజ్రాయెల్ యుద్ధోన్మాద దాడులను ఖండిస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు రైల్వే గేట్ వద్ద ఆ పార్టీ సభ్యులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితమే పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్యన ఉన్న సమస్యలను పరిష్కరించుకున్నప్పటికి, వాటి కనుగుణంగా నడుచుకోకుండా భిన్నమైన వైఖరిని చేపట్టిన ఇజ్రాయెల్ కయ్యానికి కాలు దువ్వుతూ ఉద్దేశ్యపూర్వకంగానే దాడులకు పాల్పడుతుందన్నారు. ఇప్పటికైనా, ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకొని, పాలస్తీనీయులకు రక్షణ కల్పించాలని, స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను భంగం కలుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిర బోయిన రాజయ్య, ఆర్ సీత, డివిజన్ నాయకులు సాదుల శ్రీకాంత్, ఇక్కిరి కుమార్, తమ్మడి అంజయ్య, కర్రె స్వామి, తమ్మడి రమేష్, శికిలం వెంకటేష్, కడకంచి రమేష్, దార యాదగిరి, కుర్రి మార్కండేయ, తమ్మడి మీనయ్య, అరుణ్ పాల్గొన్నారు

శ్రీకృష్ణ యాదవ సంఘం పట్టణ అధ్యక్షులుగా మర్రి పాండు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి అవరణలో రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో యధాద్రి భువనగిరి జిల్లా శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట విరేష్ యాదవ్ ఆధ్యర్యంలో నూతన పట్టణ కమిటీ సమావేశం ఎర్పాటు చేశారు. ఈ సమావేశంలో పట్టణ గౌరవ అధ్యక్షులు సింగణబోయిన సత్యనారాయణ యాదవ్ శ్రీ కృష్ణ యాదవ సంఘం పట్టణ అధ్యక్షులుగా మర్రి పాండు యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా అవిశెట్టి పాండు ఉపాధ్యక్షులుగా గుండెబోయిన నరసింమ యాదవ్ ఏర్పుల లింగ స్వామి, పర్వతి బలకృష్ణ, వడిచేర్ల మల్లేష్, తెల్జీరి శివ, సహయ కార్యదర్శి దాసారి మల్లేష్ జాయింట్ సెక్రటరీ చీమల శ్రీను, వల్లల నగేష్ కోశాధికారి గొర్ల మల్లేష్ యువజన విభాగం అధ్యక్షుడు గా కడారి ప్రవీణ్ యాదవ్ గారినీ యూత్ ప్రధాన కార్యదర్శి గా జుర్రు మహేష్ యాదవ్ అలాగే జిల్లా కమిటీ లో ఉపాధ్యక్షులు గా మేకల బల నర్సింహ సంయుక్తా కార్యదర్శి వడిచేర్ల కృష్ణ యాదవ్, కార్యదర్శి రపాక రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి గా నరాల రాజు యాదవ్ సలహాదారులు గా దశరథ గారినీ నియమించారు. ఈ కార్యక్రమంలో ,వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కునపురి కవిత, ఉపాధ్యక్షులు,డోల్ దెబ్బ రాష్ట్ర కన్వీనర్ బెల్లీ చంద్రశేఖర్ యాదవ్,ఉపాధ్యక్షులు గుండె బోయిన సురేష్,సింగనబోయిన సత్యనారాయణ,12వ వార్డు కౌన్సిలర్ ఉదరి లక్ష్మి సతీష్ యాదవ్ పాల్గొన్నారు.

రామేశ్వరంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శివశక్తి శిరిడి సాయి అనుగ్రహ మహాపీఠం రమేశ్వరంలో గురువారం రమణానంద మహర్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అనగా కార్యక్రమాలు నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

గర్భిణులకు న్యూట్రి కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సయ్యద్ ఇక్బాల్ ఏడు మంది గర్భిణులకు గురువారం న్యూట్రి కిట్స్ అందజేశారు. ఈ కిట్స్ లో ఖర్జూర పండ్లు రెండు బాక్స్ లు, రెండు మదర్ హార్లిక్స్ పౌడర్ బాక్స్ లు, నెయ్యి డబ్బా, రెండు బెల్లం పల్లి పట్టీలు, మూడు ఐరన్ టానిక్ సీసాలు ఉంటాయని, ఈ కిట్స్14-26 వారాల గర్భిణులకు పిహెచ్ సి లో, 27-34 వారాల గర్భిణులకు ఏరియా హాస్పిటల్ లేదా జిల్లా ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏ ఎన్ ఎం లక్ష్మీ, రేణుక, ఆశా కార్యకర్తలు సునీత, కవిత తదితరులు పాల్గొన్నారు.

'టికెట్ ఎవరికి వచ్చినా గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలి'

నవతెలంగాణ-వేములపల్లి

మిర్యాలగూడ నియోజకవర్గంలో టికెట్ ఎవరికి వచ్చిన గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ దేశ బోయిన రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలాంటి నిరాశకు గురి కావద్దని కాంగ్రెస్ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి కార్యకర్తలంతా పట్టుదలతో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఇప్పటినుండే కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి ఆరు గ్యారెంటీలను తీసుకువెళ్లి గ్యారెంటీగా పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 50 రోజులు పని చేస్తే 60 నెలలు అధికారం చేజిక్కించుకొని ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు వడ్డెర కులస్తులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కుంచం వెంకన్న, సంపంగి సురేష్, రుపాని రాంబాబు, వరికుప్పల వెంకన్న, కొడిధల శివ శంకర్, గోగుల గురుస్వామి, కొడిదల బుచ్చయ్య, కొర్రల వీరబాబు, వరికుప్పల ఇద్దయ్య, ఆలకుంట్ల రమేష్, గోను పెద్ద నరసింహ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చెరుకు లింగం గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ



బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వేడుకలకు హాజరై లింగం గౌడ్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు చెరుకు లింగం గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, నామాపురం ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్, పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం నియమావళిపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ -చిట్యాల

అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియమావళిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చిట్యాల ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. చిట్యాల మండలము వెలిమినేడు గ్రామములో గురువారం నాడు ఎన్నికల నియమావళి పై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు స్వేచ్ఛాయిత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలి అని తెలిపినారు. ఎలక్షన్ కోడ్ అమలు దృష్ట్యా సోషల్ మీడియా లో అనగా మీ గ్రామాల మండలాల వాట్సప్ గ్రూప్, ఫేస్బుక్ లలో ఇతరులను రెచ్చగొట్టే సమాచారాన్ని క్రియేట్ చేసి ఫార్వార్డ్ చేసిన గ్రూప్ అడ్మిన్ ల పై సంబంధిత వ్యక్తుల పై చట్ట రీత్యా చర్య తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి చట్టం పై కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుంది. చట్ట ప్రకారము చర్యలు తీసుకొనబడును అని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతోనే పారదర్శక పాలన

నవ తెలంగాణ- కేతపల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు పారదర్శక పాలన లభిస్తుంది అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం కేతపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ %డ% బిజెపి నాయకులు 100 మంది వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించేందుకు ప్రజలు కృషి చేయాలని కోరారు.అనంతరం కేతపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళలు 60 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రలోభాలకు కాదు.. మనసు నొచ్చుకొని పార్టీ మారినం

- దుష్ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- 2014లో ఎంత ఇచ్చారో చెప్పాలి
- 100 శాతం కష్టపడి పనిచేసి వెంకటరెడ్డి గెలుపు కృషి చేస్తాం
- మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



'ప్రలోభాలకు తలొగ్గేటోళ్లం కాదు. మీ అహంకారంతో మా మనసు నొచ్చుకొని పార్టీని మారినం. ఎమ్మెల్యే ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు. బిఆర్ఎస్ నేతల దుష్ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం' అని మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సంతల్లోని పశువుల మాదిరి అమ్ముడుపోయారని పేర్కొనడం పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2014లో పార్టీ మారినప్పుడు ఎంత తీసుకొని పార్టీ మారినమో చెప్పాలని డిమాండ్ చేశారు. మేము గెలిచిన తర్వాతే బిఆర్ఎస్ పార్టీలో చేరాం. ఎన్నో సంవత్సరాలు టౌన్ పార్టీ అధ్యక్షులుగా పనిచేశా ఎమ్మెల్యేను గెలిపించడం కోసం కష్టపడ్డాం అని పేర్కొన్నారు. 2018లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పార్టీలోకి వచ్చాక నన్ను రమ్మని అడిగినప్పుడు మూడు నెలల సమయం ఆగినం. నా ఇంటికి వచ్చి బతిమాలిన రోజు ఎన్ని డబ్బులు ఇచ్చి నన్ను చేర్చుకున్నారో చెప్పాలి. టౌన్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు అన్ని భుజాన వేసుకొని నీ గెలుపు కోసం పనిచేయలేదా అది వాస్తవమా కాదా అని పత్రిక ముఖంగా ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో ఏ ఒక్కరిని భూపాల్ రెడ్డి గౌరవంగా చూడలేదని ఆరోపించారు. మమ్మల్ని విమర్శిస్తే ఊరుకునేది లేదు. ఒకటంటే రెండు అనడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎంపీపీ మని మిద్దె సుమన్ కు ఎన్ని పైసలు ఇచ్చి తీసుకుపోయావో చెప్పాలన్నారు.100శాతం కష్టపడి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధితోపాటు ప్రతి విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదుకోవాలని, ఇవన్నీ లేకపోవడం వల్లే ఎమ్మెల్యే విఫలమయాలని విమర్శించారు. ఎవరు ఎన్ని చెప్పి, ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన 50 వేల మెజార్టీతో కోమటిరెడ్డి గెలవబోతున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బొజ్జ శంకర్, గోగుల రాములమ్మ, గడియ శ్రీను హిమబిందు, బుర్రి రజిత యాదయ్య, కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఏర్పుల రవి, సమద్, సమి, బసిరుద్దీన్, బోయినపల్లి శ్రీనివాస్, కయ్యూం బేగ్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, ఎంపీటీసీలు గిరి చైతన్య, పాండు, కరుణాకర్ రెడ్డి, సైదులు, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు మండది శ్రీనివాసరెడ్డి, మామిడి కార్తిక్ ,గాలి నాగరాజు, గురిజ వెంకన్న, పాదం అనిల్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో రూ.లక్షా 74వేలు పట్టివేత

నవతెలంగాణ -మునుగోడు



మండలంలోని గూడపూర్ ఎక్స్ రోడ్ వద్ద మునుగోడు నుండి నల్గొండకు వెళ్తున్న కారును పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండడంతో ఒక లక్ష 74 వేల రూపాయలు పట్టుబడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది మునుగోడు ఎస్సై వెంకటేశ్వర్లు తెలుగు నగరాల ప్రకారం నల్లగొండకు చెందిన తిరుమల లింగస్వామి ఏపీ 09 సి ఎస్ 7999 కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా డబ్బులను తీసుకెళ్తుండడంతో వాహనాల తనిఖీలు పట్టుబడిన డబ్బులను సీజ్ చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆధార పత్రాలు లేకుండా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రజలు ప్రయాణం చేసే సమయంలో 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లొద్దని సూచించారు . తనిఖీ చేసిన వారిలో ఏ ఎస్సై ఖలీల్ , కానిస్టేబుల్ రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

లక్ష రూపాయలు పట్టివేత

చండూరు : అసెంబ్లీ ఎన్నికల కోడ్ లో భాగంగా గురువారం చండూరు మండలం లోని బంగారుగడ్డ గ్రామంలో %ఖీం% - 4 టీం, చండూరు పోలీసులు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా కారులో లక్ష ఇరవై వేల రూపాయలు పట్టుబడినట్లు స్థానిక ఎస్సై ఉప్పు సురేష్ తెలిపారు. ఒక లక్ష రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ పోకల శ్రీ విద్యా రాజు మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలు ప్రభుత్వ పథకాలను ప్రతి లబ్ధిదారునికి చేరేలా చూడాలని తెలిపారు. కోట్ల రూపాయలతో ప్రభుత్వ పథకాలు ఇస్తున్న గ్రామాలలో సమస్యలు పేరుకు పోతున్నాయి అటువంటి సమస్యలను గుర్తించి అధికారులు వెంటనే చర్యలు తీసుకొని తగు పరిష్కారాలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దండ జితేందర్ రెడ్డి, మండల పంచాయతీరాజ్ అధికారి రాచూరి నరేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సుధీరెడ్డి సుమలత శ్రీనివాస్ రెడ్డి, మండల పశు వైద్య అధికారి వినయ్ కుమార్, పాములపాడు ప్రాథమిక వైద్య డాక్టర్ సంజీవ, ఏపీవో నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం నిజాముద్దీన్, మండల విద్యుత్ అధికారి అనిమల్ల మణిదీప్, సీనియర్ అసిస్టెంట్ రమణశ్రీ, సర్పంచులు అలుగుబెల్లి గోవిందరెడ్డి, ఆగ అఫ్జల్, యాతం లక్ష్మీ నరేందర్ రెడ్డి, సుధాకర్, కోటిరెడ్డి, ఎంపీటీసీలు కత్తి కనకారెడ్డి, షఫీ, ఎన్న గోవర్ధనమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్లు రజిని, నాగమణి అధికారులు ప్రజాప్రతిని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఏఐఎఫ్‌బి గెలుపు నల్లగొండ నుండి ప్రారంభం

- జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము, అసెంబ్లీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి యమయమిలు పోటీ చేయబోతున్నారని నల్లగొండ నియోజక వర్గం నుంచి మా పార్టీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ అని పోటీలో ఉంటారన్నారు. పిల్లి రామరాజు గెలుస్తాడనే దురుద్దేశంతో అనేక రకాలుగా కుట్రలువన్ని కొంతమంది వేరే పార్టీ నాయకులతో కలిసి రెండు రోజుల క్రితం ప్రెస్ మీట్ పెట్టి రామరాజు పేరు ప్రతిష్టలను దెబ్బతీసేవిధంగా వ్యవహరించారని ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము తెలిపారు.గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లడుతూ పార్టీ విధి విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన మృతుంజయను రాష్ట్ర కార్యదర్శి వర్గం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ పదవి నుండి తొలగించినట్లు ప్రకటించారు. ప్రెస్ మీట్ లో పాల్గొన్న వారికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి ఏలాంటి సంబంధం లేదన్నారు.కొన్ని పార్టీలే ఇలాంటి కుట్రలకు తెరలేపుతున్న విషయాన్ని సమాజం,మీడియా మిత్రులు గమనించవలసిన అవసరం ఉందన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి బీఫామ్ మా పార్టీ నుండి పిల్లి రామరాజు యాదవ్ కి ఇచ్చామని, 100 శాతం రాష్ట్రంలో ఖాతా కూడా ఇక్కడినుండే ఓపెన్ అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హంగు ఏర్పడబోతుందని ప్రభుత్వ ఏర్పాటు నిర్ణయించేది మేనని అన్నారు.అసెంబ్లీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న అధికార పార్టీ నాయకులు నా ఎదుగుదలను తట్టుకోలేక కుట్రపూరితంగా నల్లగొండలో నా పై ప్రెస్ మీట్ పెట్టించారని అన్నారు. మొన్న ప్రెస్ మీట్ పెట్టిన మృత్యుంజయ కనీసం రాష్ట్ర కార్యవర్గాన్ని సంప్రదించకుండా కొన్ని ప్రలోభాలకు తలొగ్గి ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని నియోజకవర్గ ప్రజలు ఇలాంటి కుట్రలను తిప్పి కొట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇంకా అనేక కుట్రలు కుతంత్రాలు జరిగే అవకాశం ఉందని వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. భూపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి నల్లగొండలో కొనుగోలు రాజకీయాలకు తెరలేపినారని బుద్ధిజీవులు వారిద్దరికీ తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.నల్లగొండ నియోజకవర్గ రాజకీయాలను మొత్తం డబ్బు చుట్టే తిప్పుతున్నారని, వారిది ప్రజాసేవ కాదని డబ్బు రాజకీయాలని ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 70 ఏళ్ల నల్లగొండ రాజకీయ ముఖచిత్ర మార్పు కోసం ఒక బహుజన బిడ్డగా నన్ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు చెన్నబోయిన నర్సమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి జలీల్, యువజన నాయకులు సోములు,ఏసు స్వామి పాల్గొన్నారు.